ఏనుగుల వీరాస్వామయ్యగారి

కాశీయాత్రచరిత్ర

కళాప్రపూర్ణ, మహోపాధ్యాయ, రావుసాహెబ్,

శ్రీ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు

తమ గద్యచింతామణిలో ఇలాగ వ్రాశారు:

'[illegible] ... 1828 ... [illegible] ...'

తృతీయ ముద్రణము

గ్రంథకర్తను గురించి, ఆయన కాలం నాటి దక్షిణదేశ రాజకీయ సాంఘిక పరిస్థితులను గురించి, గ్రంథంలోని విషయాలను సంబంధించిన తప్పులు, వివరణలు, విశేషాలు, సమకాలిక వాఙ్మయములోనుంచి సమాహర్చి సందర్భానుసారంగా ఇందులో చేర్చబడినవి.

సంపాదకుడు:

దిగవల్లి వేంకటశివరావు,

బెజవాడ.

1941



చెన్నపట్టణపు సూప్రీముకోర్టులో హేడు యింటర్ప్రెటరుగా వుండిన

యేనుగుల వీరాస్వామయ్యగారు.

(ఈ బొమ్మ కాశీయాత్రచరిత్ర 1869 ముద్రణంలో వున్నది.)

ఏనుగుల వీరాస్వామయ్యగారి

కాశీయాత్ర చరిత్ర

• తృతీయ ముద్రణము •

పీఠిక

భారతదేశ చరిత్రను గురించీ ప్రజల స్థితిగతులను గురించీ తేట తెనుగులో జాబులుగాను, దినచర్యగాను రచించబడిన యీ చరిత్రగ్రంథము తెనుగు వాఙ్మయంలో అపూర్వమైనది. ఇది అందరూ చదవవలసిన పుస్తకం. ఇది చిరకాలం కిందటనే అనగా 1838 లో నొకమాటు 1869 లో నింకొకమాటు అచ్చుపడిందిగాని మళ్ళీ అచ్చుపడలేదు. అందువల్ల ఈ పుస్తకంయొక్క ప్రతులు ఇప్పుడు చదవడానికైనా ఎక్కడా దొరకడంలేదు. ఏమారుమూలనైనా తలవని తలంపుగా ఒక ప్రతి దొరికినా దానిలోని పుటలు తిప్పితేనే నుసిఅయిపోయేటంత పాతబడి శిథిలమై వున్నాయి. వీరాస్వామయ్యగారు 1832 అ ప్రాంతంలో సి. పి. బ్రౌను దొరగారికి వ్రాయించి పంపిన పుస్తకం వ్రాతప్రతి యొకటి చెన్నపట్టణం ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీలో ఉందిగాని, అది చదవడానికి అక్కడకు వెళ్ళి కొన్నాళ్ళు ఉండాలి. అంతే కాకుండా అచ్చు పుస్తకానికీ దానికీ కొన్ని భేదాలు కూడా వున్నాయి. అందువల్ల ఈ గ్రంథం మళ్ళీ అచ్చు వేయడం చాలా అవసరమైంది.

పుస్తకం రచింపబడిన నాటికీ నేటికీ మనదేశ పరిస్థితులలో చాలా మార్పులు వచ్చాయి. అందువల్ల అప్పట్లో వీరాస్వామయ్యగారు ఆ కాలంనాటి వారందరికీ తెలిసిన సంగతులే యని విపులంగా వ్రాయక సూచించి వదిలిన రాజకీయ సాంఘిక చారిత్రిక అంశము లనేకములు ఇప్పుడు విప్పి చెప్పితేనేగాని అర్థం కావు. ఉదాహరణానికి తిరుపతి దేవస్థానంవల్ల కుంపిణీవారికి ప్రతిసాలున లక్ష రూపాయిలు ఆదాయం వస్తున్నదని ఆ గ్రంథంలో వ్రాసివున్నది. ఆ కాలంలో మన ధర్మాదాయాలన్నీ కుంపిణీవారే స్వయంగా పరిపాలించేవారనిన్నీ భోగములు, అర్చనలు కలెక్టర్లే చేయించేవారనిన్నీ, మిగిలిన సొమ్ము కుంపిణీఖజానాలో చేరేదనిన్నీ ఆ కాలంనాటి చరిత్ర చదివితేనే తప్ప తెలియదు. ఇలాంటి చరిత్రాంశా లన్నింటికీ తగిన వివరములు, తబ్సీలు, సంపాదించి ఫుట్‌నోట్సుగా వ్రాశాను.

1824-1826 మధ్య కలకత్తాలో కుంపిణీవారి కొలువులో ప్రధాన క్రైస్తవ మతాధికారిగా నుండిన బిషప్ హెబరుదొర భారతదేశంలో పర్యటనం చేసి తాను చూసిన సంగతులను తన దినచర్యలోను తన భార్యకు స్నేహితులకు వ్రాసిన ఉత్తరాలలోను వ్రాసియున్నాడు. అది బిషప్ హెబర్సు జర్నల్ అని మూడు సంపుట

ములుగా ప్రకటించబడి ఆ కాలంనాటి హిందూదేశచరిత్రను ప్రజల స్థితిగతులను గూర్చిన ప్రమాణగ్రంథంగా పూజింపబడుతూ వున్నది. ఈ వీరాస్వామయ్యగారి గ్రంథం ఆ గ్రంథానికే విధంగానూ తీసికట్టుకాదు. సందర్భానుసారంగా హెబరు గారి గ్రంథంలో నుండి కొన్ని సంగతు లీగ్రంథంలో అక్కడక్కడ ఉదాహరించాను.

పూర్వముద్రణం అచ్చుప్రతులలో వదిలివేయబడి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో వున్న వ్రాతప్రతిలోని విశేషాంశాలను కొన్నింటిని సందర్భాను సారంగా వుదాహరించాను.

వీరాస్వామయ్యగారి పర్యటనమును తెలుపగల ఒక హిందూదేశ పటమును దీనిలో చేర్చారు. శ్రీ వీరాస్వామయ్యగారి యొక్కయు, ప్రకాశనమునకు వీరికి తోడ్పడిన వీరి మిత్రులైన కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళగారు, [illegible] రాఘవా చార్యులుగారు, జార్జి నార్టనుగార్ల యొక్కయు చిత్రపటాన్ని కూడా దీనిలో చేర్చాను.

ఈ గ్రంథాన్ని మళ్ళీ యిప్పుడు ముద్రించడంలో పూర్వ ముద్రణపు మూలగ్రంథంలో మార్పులు ఏమీ చేయక యథాతథంగానే అచ్చువేయించాను. అయితే పాఠకుల సౌకర్యంకోసం గ్రంథాన్ని ప్రకరణాలుగా విభజించి, విషయం మారినప్పుడల్లా పేరాలుగా విడదీసి, వాక్యాలు సులభంగా అన్వయం కావడానికి కొన్ని కామాలు, మొదలైన గురుతులున్నూ, వాక్యాలచివర ఫుల్‌స్టాపులున్నూ వుంచినాను. అందువల్లను చరిత్రాంశాలు వివరణలుగల ఫుట్‌నోట్సువల్లను పూర్వ ముద్రణంలో 328 పుటలున్న గ్రంథం ఈ ముద్రణంలో [illegible]74 పుటలకు పెరిగింది.

కృతజ్ఞత.

కాశీయాత్ర చరిత్ర అచ్చు వేయించడానికి పూర్వముద్రణపు గ్రంథం కోసం చాలారోజులు ప్రయత్నించినా దొరకలేదు. పుస్తకం దగ్గరవున్న ఇద్దరు ముగ్గురు మనుష్యులు యిస్తామని చెప్పి యిచ్చారుకారు. ఆఖరికి వేటపాలెం సారస్వతనికేతన గ్రంథాలయంలో ఒక ప్రతి వుందని తెలియగా దాన్ని నా మిత్రులైన శ్రీ [illegible] సీతాకాంతంగారు స్వయంగా వెళ్ళి తెచ్చిపెట్టారు. దానిలో కొన్ని కాగితాలు అక్కడక్కడ చిరిగివున్నాయి. దాని కొక ప్రతి వ్రాసుకొని దానినిబట్టి ఈ పుస్తకాన్ని అచ్చు వేయిస్తూవుండగా రాజమహేంద్రవరంలో శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి దగ్గర యింకొకప్రతి వున్నట్లు తెలిసింది. దాన్ని నా మిత్రులు శ్రీ [illegible] శాస్త్రిగారు తెచ్చిపెట్టారు. ఆ ప్రతినిబట్టి అచ్చుపడిన భాగాన్ని [illegible] గ్రంథాన్ని సవరణ చేశాను.

పాత ప్రతిలో వున్న వీరాస్వామయ్యగారి బొమ్మను శ్రీ నారాయణసింగ్ చౌహాణ్‌గారు ఫొటో తీశారు. దానినిబట్టి ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు బ్లాకు తయారుచేయించి యిచ్చారు. వీరాస్వామయ్యగారి యాత్రా మార్గాన్ని తెలిపే దేశపటానికికూడా వారే బ్లాకు తయారుచేయించి యిచ్చారు.

వీరాస్వామయ్యగారు జార్జి నార్టనుగారు, రాఘవాచార్యులుగారు కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళగార్ల పటములుగల ఫోటో బ్లాకును శ్రీ పచ్చయ్యప్ప కళాశాల ధర్మాధికారులు యిచ్చారు.

ఈ గ్రంథంలో చేర్చిన రాజకీయ సాంఘిక చరిత్రాంశాలు, వివరణలు, ఫుట్ నోట్సు వ్రాయడానికి అనేక పురాతన పుస్తకాలు చదవవలసివచ్చింది. మద్రాసు కనామెరా లైబ్రరీలోవున్న ఆ పుస్తకాలను బెజవాడ రామమోహన గ్రంథాలయం ద్వారా తెప్పించుకోగలిగాను.

శ్రీ నాగళ్ల భవానీ శంకరరాయడు గారున్నూ, శ్రీ రేకపల్లి విశ్వనాథంగారున్నూ, శ్రీ మాడపాటి లక్ష్మీకాంతరావుగారున్నూ, నా గుమాస్తా శ్రీ వల్లూరు వెంకట కృష్ణారావున్ను యీ పుస్తకం వ్రాత వగైరాపనిలో నాకు చాలా సహాయంచేశారు.

యుద్ధంవల్ల కాగితం ధర ఎక్కువఅయింది. గ్రంథముద్రణం చాలా ధనవ్యయ కారణమైంది. దీనిని అచ్చువేయడాని కీక్రింద పేర్కొన్నవారు విరాళాలుయిచ్చారు:

శ్రీ పల్లెర్లమూడి పద్దయ్యగారు, యనమదల (కృష్ణాజిల్లా)	రు. 50
శ్రీ మాజేటి నాగభూషణంగారి భార్య కనకమ్మ గారు, బెజవాడ	,, 50
శ్రీ పాటిబండ అప్పారావుపంతులుగారు, బి. ఏ., బి. యల్., బెజవాడ.	,, 50
శ్రీ తోటకూర వెంకటరాజు గారు, తాడేపల్లిగూడెం.	,, 25
శ్రీ బసవరాజు సూర్యనారాయణరావు పంతులు గారి కుమారుడు శ్రీ సుబ్బారావు పంతులుగారు, బెజవాడ.	,, 20

పైవిధంగా సహాయంచేసినవా రందరికీ కృతజ్ఞుడను.

బెజవాడ,
2-9-1941.

—దిగవల్లి వేంకటశివరావు,
సంపాదకుడు.

ఏనుగుల వీరాస్వామయ్యగారు; వారి మిత్రులు.

రచయిత: దిగవల్లి వేంకట శివరావు.

ఏనుగుల వీరాస్వామయ్యగారు పందొమ్మిదో శతాబ్ద ప్రారంభంలో [illegible]గా క్రీ.శ.1780–1836 మధ్య చెన్నపట్నంలో వుండి, ప్రజాసేవచేసిన అగ్రగణ్యపురుషులు. వీరు చెన్నపట్టణంకాపురస్థులు. ఆంధ్రనియోగి బ్రాహ్మణులు. వీరి తండ్రిగారి పేరు సామయమంత్రి. వీరిది శ్రీవత్స గోత్రము. 1815 మొదలుకొని 1829 వరకూ చెన్నపట్ట ణంలో సదర్ అదాలతుకోర్టులో ఇంటర్‌ప్రిటరుగా పనిచేసిన [illegible] రస్థులైన శ్రీ పెన్నలకంటి సుబ్బారావుపంతులుగారికిన్ని, [illegible], పెలవగిరా గ్రామముల జమీందారులున్న రాజమహేంద్రవరం [illegible] అయిన శ్రీ కొచ్చెర్లకోట వెంకటరాయనింగారికిన్నీ వీరు బంధువులు.

వీ రే సంవత్సరంలో జన్మించారో తెలియలేదు. అయితే 1835లో ఉద్యోగం చాలించుకునేటప్పటికి 55 సంవత్సరాలున్నాయనుకుంటే, వీరు 1780 లో జన్మించి యుంటారు.

వీరాస్వామయ్యగారికి తొమ్మిదవ యేటనే తండ్రి చనిపోయినారు. [illegible] ఎక్కువగా లేదు. ఈయన కష్టపడి వీధిబడిలో తెలుగు, అరవము, సంస్కృతము చదువుకొని స్వయంకృషివల్ల ఇంగ్లీషు నేర్చుకొని, తన పదునారవ ఏటనే ఈస్టు ఇండియా వర్తకకంపెనీవారి కొలువులో వాలంటీరుగా ప్రవేశించి, కొన్ని చిన్న ఉద్యోగాలు చేసి మదాసులో నేటి హైకోర్టుకు పూర్వం వుండిన సుప్రీముకోర్టులో తెలుగు అరవము ఇంగ్లీషు భాషలలో తర్జుమాచేసే ఇంటర్‌ప్రిటర్ ఉద్యోగంలో 1819 లో ప్రవేశించి, హెడ్ యింటర్‌ప్రిటర్ పదవిని పొందారు. ఆ కాలంలో అది గొప్ప ఉద్యోగం. ఆ న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తులుగా [illegible] లందరి మన్ననలకూ వీరు పాత్రులై 1835 లో కొలువు చాలించుకున్నారు. వీరు 1836 వ సంవత్సరం అక్టోబరు 3 వ తేదిన స్వర్గస్థులైనారు.

వీరాస్వామయ్యగారికి యింగ్లీషు తెలుగు అరవములందున్నూ సంస్కృతములోనూ మంచి పాండిత్యం వుండేది. వీరికి శ్రుతిస్మృతులు, శాస్త్రాలు బాగా తెలుసును. వీరు అనేక పండితసభలందు పాల్గొన్నారు. 1822-23 మధ్య [illegible] దానికి జరిగిన సభలో వాదించి గెలిచారు. గయలో జరిగిన పండితసభలో మూల స్మృతులేవో ఉపస్మృతులేవో ఆదిపురాణాలేవో నిర్ణయించారు. స్మృతిచంద్రికను తర్జుమాచేశారు. వీరాస్వామయ్యగారు దొరలతో రాజకీయ సాంఘిక విషయాలు నిర్భయంగా చర్చించేవారు. వీరి అభిప్రాయాలు విమర్శనలు కొన్ని వీరు వ్రాసిన కాశీయాత్ర చరిత్రలో వున్నాయి.

సీ. పి. బ్రౌనుదొరగారు వీరికి స్నేహితులు. ఈ బ్రౌనుదొరగారు 1853-54 మధ్య ప్రకటించిన తెలుగు నిఘంటువులో ఇద్దాలి; శిదా; పోలకట్టు; [illegible] అను పదాల అర్థాలకు వీరాస్వామయ్యగారిని ప్రమాణంగా పేర్కొన్నారు.

వీరాస్వామయ్యగారు కన్యాకుమారి మొదలు కాశ్మీరంవరకున్నూ భారతదేశమంతటా రెండుసార్లు తిరిగి 1830–31 మధ్య తాముచూచిన సంగతులూ తమకుతోచిన సంగతులూ దినచర్యగాను తమ మిత్రులైన కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళగారికి జాబులుగాను వ్రాశారు. ఆనాటిభారతదేశస్థితిగతు లన్నీ అందులో వర్ణించారు. దానిలో చెన్నపట్నం చరిత్రకూడా వుంది. దానిని శ్రీనివాస పిళ్ళగారు కాశీయాత్రచరిత్ర అనే పేరుతో 1838-లో ప్రకటించారు.

కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళగారు

శ్రీ కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళగారు గడచిన శతాబ్దంలో చెన్నపట్టణంలో వుండి ప్రజాసేవచేసిన ఆంధ్రప్రముఖులు. వీరి తండ్రిపేరు మునియప్పిళ్ళ. వీరు సంపన్న గృహస్థులు. చెన్నపట్నంలో క్షామ నివారణ కోసం, 1807లో స్థాపించిన మనేగారు సత్రానికి 11 మంది దొరలతోపాటు నియమించబడ్డ 9 మంది దేశీయ ధర్మకర్తల లో వీరొకరు; చెన్నపట్నంలో కుంపిణీవారి కొలువులో పోలీసు సూపరింటుగాను మేజిస్ట్రేటుగాను పనిచేసిన వెంబాకం రాఘవాచార్యులుగా రొకరు. ఏనుగుల వీరాస్వామయ్యగారు, వీరూ కలిసి 1833 లో నందన నామ సం॥ కరవులో బీదలకు అన్నవస్త్రాలిచ్చి కాపాడడానికి చాలాపాటు పడ్డారు.

శ్రీనివాస పిళ్ళగారు చాలా ధర్మాత్ములున్నూ దూరదృష్టి కలవారున్నూ అయి విద్యాభివృద్ధికి తమ యావచ్ఛక్తినీ వినియోగించారు. ఈయనకు సంఘసంస్కార మంటే ప్రీతి. వీరు ఉదారమైన భావాలుకలవారు. ఆడపిల్లలకు విద్య నేర్పవలెననే పట్టుదలకలవారు. స్వయంగా ఒక ఆడపిల్లల పాఠశాల నడిపారు. ఈయన ప్రజలలో ఆత్మాభిజ్ఞానము వ్యాపింపచేయవలెనని చాలా కృషిచేశారు. వీరు చనిపోయేటప్పుడు విద్యాదానం కోసం 70 వేల రూపాయలు ధర్మం చేయడంవల్లనే వీరి దేశాభిమానము, విద్యాభివృద్ధియందు వీరికి గల ఆసక్తి వెల్లడి అవుతున్నాయి. వీరు చనిపోయిన కొన్నేళ్లకు ఆనిధిలో నుంచి హిందూ బాలికా పాఠశాల యొకటి స్థాపింపబడింది. వీరు దానం చేసిన నిధిలోనుంచి పచ్చయ్యప్పకాలేజీలకు అంటి మూడో పాఠశాల స్థాపింపబడింది.

జార్జినార్టన్‌గారు; వెంబాకం రాఘవాచార్యులుగారు.

1828 మొదలు 1853 వరకూ మద్రాసు సుప్రీంకోర్టులో అడ్వొకేటు జనరలుగా వుండిన జార్జి నార్టన్ దొరగారున్నూ ఇంటర్‌ప్రిటరుగానున్న ఏనుగుల వీరాస్వామయ్యగారున్నూ, శ్రీమాన్ వెంబాకం రాఘవాచార్యులు; శ్రీనివాస పిళ్ళగార్లున్నూ ముఖ్య స్నేహితులు. వీరందరూ కలిసి ఆ కాలంలో గొప్ప ప్రజాసేవ చేశారు.

పచ్చయ్యప్పగారు దాన ధర్మాలకోసం వంద చేసిన లక్షలాది ధనాన్ని వారసులు తినివేసి దుర్వ్యయంగా పాత అడ్వొకేటు జనరలైన కాంప్టన్ గారు కొత్త అడ్వొకేటు జనరలైన నార్టన్ గారు వీరాస్వామయ్యగారు కష్టపడి ఆ దానధర్మాలను బయటికి తీసి

ఏనుగుల వీరాస్వామయ్యగారు; వారి మిత్రులు.

రచయిత: దిగవల్లి వేంకట శివరావు.

ఏనుగుల వీరాస్వామయ్యగారు పంధొమ్మిదో శతాబ్దపు ప్రారంభదశలో అనగా క్రీ.శ.1780–1836 మధ్య చెన్నపట్నంలో వుండి, ప్రజాసేవచేసిన [illegible]. వీరు చెన్నపట్టణంకాపురస్థులు. ఆంధ్రనియోగి బ్రాహ్మణులు వీరి తండ్రిగారి పేరు సామయమంత్రి. వీరిది శ్రీవత్స గోత్రము. 1815 మొదలుకొని 1829 వరకూ [illegible] ణంలో సదర్ అదాలతుకోర్టులో ఇంటర్‌ప్రిటరుగా [illegible] రస్థులైన శ్రీ వెన్నెలకంటి సుబ్బారావుపంతులుగారికిన్ని, [illegible], [illegible], వెలవర్తి(?)రా గ్రామముల జమీందారులున్నూ రాజమహేంద్రవరం [illegible] అయిన శ్రీ కొచ్చెర్లకోట వెంకటరాయనింగారికిన్నీ వీరు బంధువులు.

వీ రే సంవత్సరంలో జన్మించారో తెలియలేదు. అయితే 1835లో [illegible] చాలించుకునేటప్పటికి 55 సంవత్సరాలున్నాయనుకుంటే, వీరు 1780 లో [illegible] యుంటారు.

వీరాస్వామయ్యగారికి తొమ్మిదవ యేటనే తండ్రిపోయినాడు. [illegible] ఎక్కువగా లేదు. ఈయన కష్టపడి వీధిబడిలో తెలుగు, [illegible], సంస్కృతము చదువుకొని స్వయంకృషివల్ల ఇంగ్లీషునేర్చుకొని, [illegible] ఇండియా వర్తకకంపెనీవారి కొలువులో [illegible] గాలు చేసి మద్రాసులో నేటి హైకోర్టుకు పూర్వరూపమైన [illegible] తెలుగు అరవము ఇంగ్లీషు భాషలలో తర్జుమాచేసే ఇంటర్‌ప్రిటర్ [illegible] 1819 లో ప్రవేశించి, హెడ్ యింటర్‌ప్రిటర్ పదవిని పొందారు. [illegible] గొప్ప ఉద్యోగం. ఆ న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తులుగా [illegible] లందరి మన్ననలకూ వీరు పాత్రులై 1835 లో కొలువు [illegible]. వీరు 1836 వ సంవత్సరం అక్టోబరు 3 వ తేదిన స్వర్గస్థులైనారు.

వీరాస్వామయ్యగారికి యింగ్లీషు తెలుగు అరవములందున్నూ సంస్కృతములోనూ మంచి పాండిత్యం వుండేది. వీరికి స్మృతిస్మృతులు, శాస్త్రాలు [illegible]. వీరు అనేక పండితసభలందు పాల్గొన్నారు. 1822–23 మధ్య [illegible] దానికి జరిగిన సభలో వాదించి గెలిచారు. [illegible] జరిగిన [illegible] స్మృతులేవో ఉపస్మృతులేవో ఆదిపురాణాలేవో నిర్ణయించారు. [illegible] తర్జుమాచేశారు. వీరాస్వామయ్యగారు దొరలతో [illegible] నిర్భయంగా చర్చించేవారు. వీరి అభిప్రాయాలు విమర్శలు కొన్ని వీరు వ్రాసిన కాశీయాత్రా చరిత్రలో వున్నాయి.

సీ. పి. బ్రౌనుదొరగారు వీరికి స్నేహితులు. ఈ బ్రౌనుదొరగారు 1852–54 మధ్య ప్రకటించిన తెలుగు నిఘంటువులో ఇద్దాణీ; కిదా; పోటక్లు; [illegible] అను పదాల అర్థాలకు వీరాస్వామయ్యగారిని ప్రమాణంగా [illegible].

వీరాస్వామయ్యగారు కన్యాకుమారి మొదలు కాశ్మీరంవరకున్నూ భారతదేశమంతటా రెండుసార్లు తిరిగి 1830–31 మధ్య తాముచూచిన సంగతులూ తమకుతోచిన సంగతులూ దినచర్యగాను తమ మిత్రులైన కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళగారికి జాబులుగాను వ్రాశారు. ఆనాటి భారతదేశ స్థితిగతులన్నీ అందులో వర్ణించారు. దానిలో చెన్నపట్నం చరిత్రకూడా వుంది. దానిని శ్రీనివాస పిళ్ళగారు, కాశీయాత్రచరిత్ర అనే పేరుతో 1838లో ప్రకటించారు.

కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళగారు

శ్రీ కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళగారు గడచిన శతాబ్దంలో చెన్నపట్టణంలో వుండి ప్రజాసేవచేసిన ఆంగ్రప్రముఖులు. వీరి తండ్రిపేరు మునియప్పిళ్ళ. వీరు సంపన్న గృహస్థులు. చెన్నపట్నంలో క్షామనివారణ కోసం, 1807లో స్థాపించిన మణేగారు సత్రానికి 11 మంది దొరలతోపాటు నియమించబడ్డ 9 మంది దేశీయ ధర్మకర్తలలో వీరొకరు; చెన్నపట్నంలో కుంపినీవారి కొలువులో పోలీసు సూపరింటుగాను మేస్త్రీటుగాను పనిచేసిన వెంబాకం రాఘవాచార్యులుగారొకరు. ఏనుగుల వీరాస్వామయ్యగారు, వీరూ కలిసి 1833 లో నందననామ సం॥రవులో బీదలకు అన్నవస్త్రాలిచ్చి కాపాడడానికి చాలాపాటు పడ్డారు.

శ్రీనివాస పిళ్లగారు చాలా ధర్మాత్ములున్నూ దూరదృష్టి కలవారున్నూ అయి విద్యాభివృద్ధికి తమ యావచ్ఛక్తినీ వినియోగించారు. ఈయనకు సంఘసంస్కారమంటే ప్రీతి. వీరు ఉదారమైన భావాలుకలవారు. ఆడపిల్లలకు విద్య నేర్పవలెననే పట్టుదలకలవారు. స్వయంగా ఒక ఆడపిల్లల పాఠశాల నడిపారు. ఈయన ప్రజలలో ఆంగ్లజ్ఞానము వ్యాపింపచేయవలెనని చాలా కృషిచేశారు. వీరు చనిపోయేటప్పుడు విద్యాదానం కోసం 70 వేల రూపాయలు ధర్మం చేయడంవల్లనే వీరి దేశాభిమానము, విద్యాభివృద్ధియందు వీరికి గల ఆసక్తి వెల్లడి అవుతున్నాయి. వీరు చనిపోయిన కొన్నేండ్లకు ఆనిధిలో నుంచి హిందూ బాలికా పాఠశాల యొకటి స్థాపింపబడింది. వీరు దానం చేసిన నిధిలోనుంచి పచ్చయ్యప్పకళాశాలకు అంటి మూడో పాఠశాల స్థాపింపబడింది.

జార్జినార్టన్‌గారు; వెంబాకం రాఘవాచార్యులుగారు,

1828 మొదలు 1853 వరకూ మద్రాసు సుప్రీం కోర్టులో అడ్వకేటు జనరలుగా వుండిన జార్జి నార్టన్ దొరగారున్నూ ఇంటర్‌ప్రిటరుగానున్న ఏనుగుల వీరాస్వామయ్యగారున్నూ, శ్రీమాన్ వెంబాకం రాఘవాచార్యులు; శ్రీనివాస పిళ్ళగారున్నూ ముఖ్య స్నేహితులు. వీరందరూ కలిసి ఆకాలంలో గొప్ప ప్రజాసేవ చేశారు.

పచ్చయ్యప్ప గారు దాన ధర్మాలకోసం వదలివేసిన లక్షలాది ధనాన్ని వారసులు తినివేసి కూర్చోగా పాత అడ్వకేటు జనరలైన కాంప్టన్ గారు కొత్త అడ్వకేటు జనరలైన నార్టన్ గారు వీరాస్వామయ్యగారు కష్టపడి ఆ దానధర్మాలను బయటికి తీసి

వాటి పరిపాలన కోసం చెన్నపట్నం సుప్రీము కోర్టులో ఒక స్కీము తయారు చేయించారు. ఆ ప్రకారం 1832లో ఏర్పాటు చేయబడిన కమిటీ ధర్మకర్తల బోర్డులో శ్రీనివాస పిళ్ళగారి నొకధర్మకర్తగా నియమించారు. ఆబోర్డుకు శ్రీ కొంబాకం రాఘవాచార్యులుగారు అధ్యక్షులుగా వున్నారు. ఆయన 1842లో చనిపోగా శ్రీనివాసపిళ్ళగారే అధ్యక్షులైరి. 1852 లో వారు చనిపోయేవరకు ఆపదవిలో వున్నారు. జార్జినార్టన్ గారు పేట్రన్ గా వుండి పచ్చయ్యప్పకళాశాల స్థాపనకూ అభివృద్ధికీ మూలకారకులలో ఒకరైనారు.

కంపెనీ పరిపాలన: ప్రజల స్థితి.

1835 వరకూ యీ దేశంలో ఇంగ్లీషు విద్య స్థాపింపబడలేదు. ప్రజలలో అజ్ఞానం చాలా వ్యాపించివుంది. కంపెనీవారు కేవలం రాజ్యాక్రమణలోను వ్యాపారంలోను పన్నుల వసూలులోను మునిగి తమ లాభమే ఆలోచించేవారు గాని ప్రజల కష్టసుఖాలను గురించి యోచించేవారు కాదు. పూర్వపు గ్రామ పంచాయితీల పరిపాలన తీసివేసి కలెక్టర్ల పరిపాలన స్థాపించారు. ఈ కంపెనీపరిపాలనలో ప్రజలు దరిద్రులై, విద్యలేక అజ్ఞానాంధకారంలోను అనారోగ్యంలోను పడి కుంగిపోవడము, రాకపోకలకు రోడ్లు, పల్లపు సాగుకు సౌకర్యాలు లేకపోవడము, పన్నులధికంగా వుండి రైతులు భరించలేక పోవడము, పన్నులివ్వలేనివారిని హింసించడము, కలెక్టర్ల నిరంకుశత్వము, అధికారుల లంచగొండితనము కోర్టుల దుష్ప్రయోగాలు, క్రైస్తవ మతబోధకుల విజృంభణములవల్లను ఇంకా ఇతర అన్యాయాల వల్లను ప్రజలు బాధపడుతూ వుండే వారు. కొంత ఉదారబుద్ధి గలిగి విద్యాభివృద్ధి చేయ దలచిన చెన్నపట్నం గవర్నరు సర్ తామస్ మన్రో 1827 లో అకాలమరణం పొందడంతో ఆ కాస్త మంచి ప్రయత్నంకూడా ఆగిపోయింది.

మన దేశప్రజలకు ఇంగ్లీషు వారిని చూస్తే భయం. తమ బాధలు, తమ కష్టాలు ఎవరితో చెప్పుకోవాలో ఎలా చెప్పుకోవాలోకూడా తెలియదు. వారికి దారి చూపించే రాజకీయ నాయకులున్నూ లేరు.

హిందూ లిటరరీ సొసైటీ.

ఇలాంటి పరిస్థితులలో ప్రజలలో కొంత చైతన్యమూ విజ్ఞాన వికాసమూ కలిగించాలని ఏనుగుల వీరాస్వామయ్యగారు, కొంబాకం రాఘవాచార్యులుగారు, శ్రీనివాస పిళ్ళగారున్నూ కలిసి జార్జి నార్టనుగారి నాయకత్వం కింద చెన్నపట్నంలో హిందూ లిటరరీ సొసైటీ అనే ప్రజాసంఘాన్ని స్థాపించి సభలు చేసి ఉపన్యాసాలిప్పించి గొప్ప కృషిచేశారు. ఈసభ ఆదరణకింద దేశ చరిత్రను గురించి దేశ పరిపాలనను గురించీ రాజ్యాంగశాస్త్రమును గురించీ ఇంగ్లీషు విద్య ఆవశ్యకతను గురించీ ప్రజల హక్కులను గురించి నార్టనుగారు 1833–34 మధ్య కొన్ని మహోపన్యాసాలిచ్చారు. అందువల్ల చెన్నపట్నం ప్రజలలో రాజకీయ పరిజ్ఞానం కలిగింది. ప్రజలు ఇంగ్లీషు విద్య కావలెనని కంపెనీవారిని కోరడం ప్రారంభించారు.

నవయుగారంభం

చెన్నపట్నంలో ఒక ఇంగ్లీషు కాలేజీ స్థాపించడం అవసరమనిన్ని తాము కూడా కొంతసొమ్ము విరాళం యిస్తామనిన్ని ప్రభుత్వం స్థాపించే విద్యాసంస్థల పరిపాలనలో తమకుకూడా కొంత అధికారమూ పలుకుబడీ వుండాలనిన్నీ కోరుతూ ఒక మహాజరు తయారుచేసి 70 వేలమంది సంతకాలుచేసి జార్జినార్టన్ గారి ద్వారా 1838 నవంబరు లో గవర్నరుకు అందచేశారు. అంతట గవర్నరు ఎల్ఫిన్‌స్టన్ గారు ఇంగ్లీషువిద్యావిధానం స్థాపించడానికి నిశ్చయించి కొందరు దొరలును దేశీయులును గల ఒకయూనివర్సిటీ బోర్డును 1839 లో నియమించారు. అందులో మన రాఘవాచార్యులు గారు, శ్రీనివాస పిళ్ళగారుకూడా సభ్యులు. దానికి జార్జినార్టన్ గారు అధ్యక్షులు. తరవాత స్థాపింపబడిన మద్రాసు యూనివర్సిటీ అనే ఉన్నత పాఠశాల పరిపాలక వర్గంలోకూడా వీరిని సభ్యులుగా నియమించారు. 1841 ఏప్రిల్ నెలలో జరిగిన ఆ ఇంగ్లీషు ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవంలో ప్రజల ఉత్సాహంచూసి ఒక నూతన యుగం ప్రారంభమైందని గవర్నరు గారే అన్నారు.

శ్రీ గాజుల లక్ష్మీనర్సుసెట్టిగారు

వీరాస్వామయ్య ప్రభృతులు ప్రజాసేవ ప్రారంభించిన పదేండ్లలోనే చెన్నపట్నంలో అగ్రవర్తకులైన శ్రీ గాజుల లక్ష్మీనర్సుసెట్టిగారు రాజకీయనాయకులై కుంఫిణీపరిపాలనలోవున్న లోపాలూ మిషనరీలుచేస్తూవున్న అన్యాయాలు ప్రజలకష్టాలు పై వారికి తెలియచేసి రాజ్యాంగ సంస్కరణల కోసం పాటుపడడానికి చెన్నపట్టణ స్వదేశసంఘం అనే ప్రజాసంఘాన్నీ క్రిసెంటు అనే జాతీయపత్రికను 1844 లో స్థాపించి గొప్ప రాజకీయ ఆందోళన లేవదీసి ఇరవైయేండ్లు ప్రజాసేవచేశారు.

ఇలాగ తరువాత కలిగిన విద్యాభివృద్ధికీ జాతీయ చైతన్యానికీ ఉత్తరదేశంలో రామమోహనరాయల లాగ ఇక్కడ మన శ్రీనివాసపిళ్ళె, వీరాస్వామయ్య ప్రభృతులే పునాదివేశారని నిస్సంశయంగా చెప్పవచ్చు. పచ్చయ్యప్పకళాశాలాభవనంలో 1868 లో ఉపన్యసిస్తూ అప్పట్లో చెన్నపట్నం హైకోర్టులో అడ్వకేటు జనరల్‌గా వున్న జాన్ బ్రూస్ నార్టన్ గారు ఈ దక్షిణ హిందూస్థానంలో ఇంగ్లీషు విద్యాభివృద్ధికి మూలపురుషులు వీరేనని ప్రశంసించారు.

చరిత్ర సాధనాలు

ఏనుగుల వీరాస్వామయ్యగారి జీవితాన్ని గురించీ వారి కాలంనాటి స్థితిగతులను గురించీ వారు చేసిన ప్రజాసేవను గురించీ శ్రీనివాసపిళ్ళ ప్రభృతులను గురించీ ఇంకా వివరాలు తెలుసుకోగోరేవారు ఈక్రింది పుస్తకాలు, పత్రికలు, చూడవచ్చును.

Rudimentals — by George Norton (1841)

Educational Speeches of The Hon. John Bruce Norton 1853—1865

The Madras Journal of Education. April 1868, p p. 154—155

The Asylum Press Almanac - Madras, 1820—1855

The History of Pachaiappa's Charities

History of the Presidency College Madras (Centenary) 1940.

The Madras Tercentenary Commemoration Volume

The History of Madras—Prof. C. S. Srinivasachari

Vestiges of Old Madras — H. D. Love

Life of Gazula Lakshminarsu Chetty Garu, - Representative men of Southern India-by G. Parameswaram Pillai (1896)

The Journal of Vennelacunty Soobrow, Native of Ongole —Foster Press, Madras, 1873

శ్రీ ఒంగోలు వెంకటరంగయ్యపంతులుగారు వ్రాసిన 'నెల్లూరులోని కొందరు గొప్పవారు'— వెన్నెలకంటి సుబ్బారావుపంతులుగారు' అనే చిన్న పుస్తకం.

1941 సం॥ మార్చి 1 వ తేది మొదలు కృష్ణాపత్రికలో 11 సంచికలలో ప్రకటింపబడిన "ఇంగ్లీషుచదువులు" అనే శీర్షికతో నేను వ్రాసిన వ్యాసాలు.

ఆంధ్రపత్రిక వృషసంవత్సరాది సంచికలో 'చెన్నపట్టణము దాని పూర్వ చరిత్ర' అనే శీర్షికతో నేను వ్రాసిన పెద్దవ్యాసం.

ఆంగ్ర వార పత్రికలో 1941 సం॥ మార్చి 26 తేదీ మొదలు 5 సంచికలలో నేను వ్రాసిన "బిషప్ హెబర్ గారి భారతదేశయాత్ర" అనే వ్యాసాలు.

ఆ పత్రికలోనే 1941 సం॥ ఫిబ్రవరి 5 వ తేదీన కాశీయాత్ర చరిత్రను గురించిన్ని జూలై 30 వ తేదీన శ్రీ ఏనుగుల వీరాస్వామయ్యగారిని గురించిన్ని నేను వ్రాసిన వ్యాసాలు.

సి. పి. బ్రౌనుదొరగారికి వీరాస్వామయ్యగారు వ్రాసిన లేఖ

[వీరాస్వామయ్యగారి దస్తూరీతో ఇంగ్లీషులో వ్రాయబడిన ఈ లేఖ, చెన్నపట్టణమున ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీలో వున్న కాశీయాత్ర చరిత్ర వ్రాతప్రతిచివర అతికించి యున్నది. దానికి నకలు. ఉత్తరంపైన బ్రౌనుగారి దస్తూరీతో రిమార్కు వున్నది. ఆ కాగితంపైన "సి. పి. బ్రౌన్ ఎస్క్వైర్, మచిలీపట్టణము" అని పై విలాసము న్నది.]

మద్రాసు
1831 వ సం॥ సెప్టెంబరు
15 వ తేది.

నా ప్రియమైన అయ్యా,

నేను నాకుటుంబంతో కిందటి నవంబరు నెలలో సుఖముగా చెన్నపట్టణం చేరి సుప్రీము కోర్టులో నా (ఇంటర్ ప్రిటర్) పని మామూలుగా చేస్తున్నాను. నేను చాలాకాలము సెలవులో వున్నందున పేరుకొనిపోయిన పని చాలా మిగిలిపోయి యున్నది. అందువల్ల మీకు ఇంతకు పూర్వము జాబు వ్రాయలేకపోయాను. ఇందుకు నన్ను క్షమింప వేడుతాను.

నేను చెన్నపట్టణం చేరిన తరవాత కీ॥ శే॥ జంగం పాపయ్యగారి భార్యను కొమాళ్ళను కలుసుకొని వారిదగ్గరనున్న స్కాందం *అనే గ్రంథంయొక్క వివరాల నడిగి తెలుసు కొన్నాను. ఈ స్కాందంలో * 6 సంహితలు 50 ఖాండ్లు ఒకలక్ష గ్రంథం ఉన్నది. ఆ యారు సంహితల పేర్లు యేవనగా:—

*సనత్కుమార, సంహిత	౧	వీటిక్కి శ్లోకాలు	౧౫౦౦౦
*సూతసంహిత	౨		౬౦౦౦
*బ్రహ్మసంహిత	౩		౩౦౦౦
*వైష్ణవ సంహిత	౪		౫౦౦౦
*శంకర సంహిత	౫		౩౦౦౦౦
*సౌరసంహిత	౬		౧౦౦౦

ఈ ఆరు సంహితలలో పాపయ్యగారు అయిదవదైన శంకర సంహిత * నిర్దుష్టమైన చక్కని తెనుగు పద్యములలోనికి అనువదింపజేశారు. దానిని నేను తెచ్చినాను. తమరు పంపమంటే ఆ ఆరు సంహితలను బంగీలో పంపుతాను; లేదా శంకర సంహిత * తెలుగుతర్జుమా మాత్రమే పంపుతాను. ఏ సంగతీన్నీ తెలుప కోరుతాను.

ఈసారి కాశీయాత్ర చేయడంలో నేను కడప, హైదరాబాదు, నాగపూరు, జబల్ పూరు, మిరిజాపూరు, అలహాబాదులమీదుగా పోయినాను. తిరిగి వచ్చేటప్పుడు నేను ఘాజీపూరు, చప్రా, పట్నా, గయ, కలకత్తా, పూరీ (జగన్నాథము) గంజాము మీదుగా అన్ని ఉత్తరజిల్లాలలోనుంచీ వచ్చాను. దీనిని గురించిన సరియైన వృత్తాంతము వ్రాస్తూ వచ్చాను. ఈ వృత్తాంతంలో హైందవ పుణ్యస్థలము లన్నిటి యొక్క చరిత్రలు మహానదుల చరిత్రలు మొదలైనవి వ్రాశాను. హిందూ మహమ్మదీయ క్రైస్తవమతములను గురించీ హిందూపురాణములను గురించీ జ్యోతిశ్శాస్త్రమును గురించీ చర్చించాను. మరిన్నీ నేను చూచిన ఆయా ప్రదేశములలోని ప్రజల యాచారాలు వ్యవహారాలు వానిలో ఒకచోటుకు ఇంకొకచోటుకు భేదము లుండడానికి గల కారణాలున్నూ వర్ణించాను.


ఈ పుస్తకము చాలమంది కావలెనంటున్నారు. మచిలీపట్టణంలో మీరు స్థాపిస్తామని సెలవిచ్చిన ముద్రాక్షరశాలలో యీ పుస్తకాన్ని అచ్చువేయించి మూడువందల ప్రతులు ప్రకటించడానికి అవకాశముంటుందా? ఈపుస్తకాలు శీఘ్రంగానే అమ్ముడై పోతాయని నానమ్మకము. ఈపుస్తకమిప్పుడు వ్రాతలో 400 అరఠావులున్నవి. తమ సెలవైతే బంగీటపాలులో తమ కొక ప్రతిని పంపుతాను. తమరు నెమ్మది మీద చిత్తగించి దానిపైన తమ యభిప్రాయం దయచేయవచ్చును.

---


* ఈ మాటలు అసలు ఉత్తరంలో కూడా తెలుగులోనే వున్నాయి.

ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్రా చరిత్ర
సంపాదకుని ఫుట్‌నోట్సు - వివరణల సూచిక.

కాశీయాత్ర చరిత్ర మూలగ్రంథంలో వివరణలు



ఈ పటములో 1 మొదలు 25 వరకు కనబడు అంకెలు వీరాస్వామయ్యగారు ౧౮౩౦ – ౧౮౩౧ మధ్య చేసి వచ్చిన యాత్రలోని మార్గమును సూచించుచున్నవి. ఈ అంకెల మధ్య గల ముఖ్యమైన ప్రాంతాల వివరాలు పుస్తకమువల్ల తెలియగలవు.



నదులు; పర్వతములు.

ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్ర

మ జి లీ వూ ళ్ళ ప ట్టి క

హిందూదేశ పటములో

మజిలీ సంఖ్య	నడిమి వూళ్ళు.	పుట
	చోళీపురము	౨౬
	మనోజీపేట	౨౬
	జడచర్ల	౨౭
	నాగనపల్లె లేక బాలనగరం	౨౮
	జానంపేట లేక ఫరక్కానగరం	౨౯
	షాపురం	౨౯
	జూన్ ౨౯.	
5.	హాయిదరాబాదు	౩౨-౪౦
	బేగంబజారు	౩౩
	జూలై ౮.	
	శికిందరాబాదు	౩౫
	గోలకొండ	౩౬
	జూలై ౨౦.	
	మేడిచర్ల	౩౭
	మాసాపేట	౪౦
	బిక్కనూరుపేట	౪౧
	కామారెడ్డిపేట	౪౨
	మల్లుపేట	౪౨
	యీదలవాయి	౪౩
	జగనంపల్లె	౪౪
	వేములవాడ	౪౫
	దూదుగాం	౪౫
	స్వర్ణ	౪౫
	అర్మూరు	౪౫
	రామనపేట	౪౬
	జూలై ౩౧.	
	(గోదావరి దాటడం)	
6.	నిర్మల (తుళదగ్గరము)	౪౬-౫౦
	ఆగష్టు ౧.	
	వొడ్డమూరు	౫౧
	విచోచిడా	౫౨

మజిలీ సంఖ్య	నడిమి వూళ్ళు.	పుట
	యేదులాబాదు	౫౨
	(పిన్నగంగ దాటడం ౫౪)	
	ధనోరా	౫౩
	కాయరా	౫౪
	వోణి	౫౫
	వరోడా	౫౬
	సాకిరి	౫౭
	మాండుగాం	౫౮
	చిందీ	౫౮
	గూంగాం	౫౯
	తాకీలీఘాటు	౫౯
	ఆగష్టు ౧౪.	
7.	నాగపూరు	౬౦-౭౩
	ఆగష్టు ౨౧.	
	కామిటి	౬౩
	ఆగష్టు ౨౬.	
	రామటెంకి	౭౪-౭౫
	[illegible]	౭౬-[illegible]
	[illegible]రాయి	౭౮
	[illegible]	౭౮
	[illegible]విడి*	౭౯
	[illegible]మిని	౮౦
	నారాయణగంజ*	౮౦
	[illegible]గంజ*	౮౦
	[illegible]పూరం	[illegible]
	[illegible]	౮౧
	[illegible]	౮౧
	[illegible]*	౮౪
	[illegible]	౮౫
	[illegible]*	౮౬
	సప్టెంబరు ౬.	
	(నర్మదానది దాటడం)	

*దారిలోవున్న చిన్నవూళ్ళ వివరాలు ఆయా పుటలలో వున్నాయి.

*దారిలోవున్న చిన్నవూళ్ళ జాబితాలు ఆయా పుటలలో వున్నాయి

మజిలీ సంఖ్య	నడిమి వూళ్ళు.	పుట
	మార్చి ౧౫	
	గంగానదిపైన ప్రయాణం	౨౩౨
16.	మూంగేరి (మాంఘేరు)	౨౩౪
	సీతాగుండం	౨౩౪
	జాంగీరు (జాంగీరాబాదు)	౨౩౬
	(ఛాతా వైద్యనాథం ౨౩౭–౨౩౮)	
	కహాలుగాం	౨౩౯
	భాగల్పూరు	౨౪౦
	మార్చి ౧౭.	
17.	రాజామహలు	౨౪౦
	బదరుగంజు	౨౬౨
	పటకాబాడి	౨౬౩
	ఏప్రిల్ ౧	
18.	కృష్ణనగరు	౨౬౬
	నదియ్యా, నద్యా, నవద్వీపము	౨౬౭
	శాంతిపూరు (సమతిపూరు)	౨౬౭
	హుగ్గలి	౨౬౮
	అచానకు (బారకపూరు)	౨౬౮
	శ్రీరాంపూరు	౨౬౮
	ఏప్రిల్ ౯.	
19.	కలకత్తా	౨౬౯–౨౮౦
	(ఆగ్రా, లేక అగరా ౨౭౪)	
	(మూర్షిదాబాదు లేక మక్సూదాబాదు ౨౬౭, ౨౭౫, ౨౭౬)	
	జూన్ 3.	
	పుసుబడియా	౨౮౦
	బాగునా	౨౮౨
	సీదామాట్టు	౨౮౨
	డబరా	౨౮౨
	భద్రకాళి	౨౮౩
	రాణీసరాయి	౨౮౪
	జెలేశ్వరం-పట్టణా	౨౮౪
	బస్తా	౨౮౪
	బాలేశ్వరం	౨౮౫–౨౮౭
	సూరంగు	౨౮౮
	భద్రిక	౨౮౯
	అకులాపదా	౨౯౦
	మూడియాపాడు	౨౯౦
	జాజిపురం (నాభిగయా)	౨౯౦
	గోపాలపూరు	౨౯౧
	ఛత్రియా	౨౯౨
	జూన్ ౧౮.	
	(మహానది దాటడం)	
	కటకం	౨౯౯
	గోపాలపూరు	౩౦౦
	పిప్లి	౩౦౧
	సత్యవాది	౩౦౦
	జూన్ ౨౧.	
	జగన్నాథము	౩౦౧–౩౧౪
	(భువనేశ్వరము ౩౧౯)	
	జూన్ ౨౪.	
	నరసింగపాటు	౩౧౪
	జూన్ ౨౬.	
	మాణిక్యపట్టణము	౩౧౫
	చిలకసముద్రం (గాటువాడ)	౩౧౫
	మినాగుప్ప	౩౧౫
	మాలుద్ది	౩౧౬
	ప్రయాగ	౩౧౭
	జూన్ ౩౦.	
	గంజాం	౩౧౭–౧౮
	(ఋషికుల్యానది)	
	జులై ౧.	
	నాయుడుపేట	౩౧౯
20.	ఛత్రపురం	౩౧౯
	బరంపురం	౩౧౯–౨౦

మజిలీ సంఖ్య	నడిమి వూళ్ళు.	పుట
	ఆకులల్లూరు	౩౫౬
	వెలగపూడి సత్రము	౩౫౭
	కరేడు	౩౫౭
	కొత్తసత్రము	౩౫౭
	జువ్వల దిన్నె	౩౫౮
	పంటల్లూరు	౩౫౮
	కొడవలూరిసత్రం	౩౫౮
	అగష్టు ౨౫.	
	(పినాకినీనది దాటడం)	
24.	నెల్లూరు	౩౫౯
	అగష్టు ౨౭.	
	మనుబోలు	౩౬౦
	గూడూరు	౩౬౦
	నాయుడిపేట	౩౬౦

మజిలీ సంఖ్య	నడిమి వూళ్ళు.	పుట
	బ్రాహ్మణపుదూరు	౩౬౦
	దొరవారి కోనేరు	౩౬౧
	మన్నారు పోలూరు	౩౬౨
	(కోటపోల్యూరు)	,,
	చిలకలపూడిరామస్వామిసత్రం	౩౬౨
	సుబ్బూరుపేట	౩౬౨
	గుమ్మడిపూడి	౩౬౩
	సెప్టెంబరు ౧.	
	పొన్నేరి	౩౬౪
	విమ్మాప్పు	౩౬౫
	సెప్టెంబరు ౨.	
25.	తిరువట్టూరు	౩౬౬-౩౬౭
	౧౮౩౧ సం॥ సెప్టెంబరు ౩.	
	చెన్నపట్టణము	౩౬౭-౩౭౪

షరా:— బ్రాకెట్లలోనివి మజిలీవూళ్ళు కావు. అవి సందర్భానుసారంగా వర్ణింపబడ్డ వూళ్ళు.

సవరణ:

17 వ పుట, 2 వ కాలము, 1-3 పంక్తులలో కర్ణాటకము, ఆర్కాటు నవాబు, రాయజీలను గూర్చిన ఫుట్‌నోట్ వివరణల పుట, ౨౨౦ అని తప్పు పడింది. ౨౦౨ అని దిద్దుకోవలెను.

చెన్నపట్టణ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములో నున్న కాశీయాత్ర చరిత్ర వ్రాత ప్రతిని గురించి వారిపుస్తకాల పట్టికలో వ్రాయబడిన వివరము.

A DESCRIPTIVE CATALOGUE
OF THE
TELUGU MANUSCRIPTS IN THE GOVERNMENT
ORIENTAL MANUSCRIPTS LIBRARY,
MADRAS.

Vol. VI. Vacanakavyas, Pages 1727–1728.

No. 1407. కాశీయాత్ర చరిత్ర.

KASIYATRA CARITRA.

Substance, paper. Size, 12½ × 8¾ inches. Pages, 490. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete.

The following note appears in the beginning of the work:

"*N. B.*—The printed copy is somewhat abridged from the present one, which was presented to me by the author. This manuscript is given at full length; another copy in my library No. 247 is the abridged one—and the printed edition is yet more retrenched. The present Volume is the best of the three: the alterations afterwards made being not always improvements."

"C. P. Brown 1839"

At the close of the work is made the following note in pencil "Examined by Appiah and Vencatrow, Reader."

At the end of the MS is pasted a private letter of the Author Enugula Viraswamí dated 15th December 1831, and addressed to Mr. C. P. Brown. In this letter the Author describes the work as follows:

"During my last travel to Benares, I took my route in going thro' Cuddapah, Hyderabad, Nagpore, Jabalpore, Mirjapore and Allahabad. In return I came by Gazipore, (Chaprah), Patna, Gya's, Calcutta, Pooree, Ganjam and all the Northern districts, and kept a correct journal of the same. I beg also to inform you that in that journal, I have been giving a correct brief histories of all the Hindoo holy places, rivers, etc., and made several observations upon Hindooism, Mahamadism and Christianity, also upon Hindoo Mithology and Astronomy. I have also commented shortly upon customs, manners, castes, laws and late Governments of the several places."

శ్రీ ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్ర చరిత్ర



శ్రీ వీరాస్వామయ్యగారి పటములో కుడిచేతి ప్రక్క ముందు కుర్చీలో కూర్చుని యున్నారు. వీరి వెనుక కూర్చున్నవారు శ్రీ కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్లె గారు. వీరు వీరాస్వామయ్యగారి జీవితమును, కాశీయాత్ర చరిత్రమును 1838 లో అచ్చు వేయించిరి. ఎడమప్రక్క కూర్చున్నవారు శ్రీమాన్ వెంబాకం రాఘవాచార్యులు గారు. వీరందరి వెనుక నిలిచియున్నవారు 1827 మొదలు 1853 వ సంవత్సరము వరకు మదరాసు సుప్రీము కోర్టులో అడ్వొకేటు జనరలుగా నుండిన శ్రీ జార్జి నార్టను గారు. వీరందరును కలిసి 1833 లో చెన్నపట్టణమున హిందూ లిటరరీ సొసైటీని స్థాపించి ప్రజాసేవ చేసి పాశ్చాత్య విద్యాభివృద్ధికి జనకులైరి. ఈ పటమును దయతో నొసగిన మదరాసులోని శ్రీ పచ్చయ్యప్ప కళాశాల ప్రిన్సిపాలు గారలకు వందనములు.

— దిగవల్లి వేంకట శివరావు.

కాశీయాత్రచరిత్ర

ఏనుగుల వీరాస్వామయ్యవారి

చేత వ్రాయబడి,

కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళెగారి

ఉత్తరువు ప్రకారం

పుదూరి నారాయణశాస్త్రిచేత

లేఖక తప్పులు దిద్దబడి

౧౮౩౮ సం॥ ఏప్రిల్ నెలలో

అచ్చువేయబడిన యీపుస్తకము గవరన్మెంటువారి వుత్తరవు ప్రకారము

వర్తమాన తరంగిణీ ముద్రాక్షరశాల యందు

పువ్వాడ వేంకటరావుగారి వలన

రెండవసారి

ముద్రింపబడినది.

౧౮౬౯ దో సం॥ డిసెంబరు నెల

పీఠిక.

ఇందువల్ల అతి వినయముతో తెలియపరచుట యేమంటే యేను గల వీరాస్వామి అయ్యవార్లంగారు కాశీయాత్ర బోవునప్పుడు-యాత్ర సంగతులున్ను ఆయా ప్రదేశముల వినోద సంగతులున్ను వ్రాయించి పంపించవలెనని యడిగినందున వారు ఆలాగే అప్పుడప్పుడు వ్రాయించి పంపగా ఆ సంగతులను పుస్తకముగా చేర్చినాను. అది కరకరంబాటి తపాలా రైటరు-పనయూరు వెంకు మొదలారి అరవభాషతో తర్జుమా చేయించగా అచ్చు వేయించి ప్రచురము చేయబడియున్నది. అనేక గొప్ప ప్రభువులు తెనుగుభాషతో నావద్దనున్న యీ పుస్తకము ప్రచురము చేయబడితే బహుజనోపయుక్తముగా నుండునని కోరినందున పైన చెప్పిన పుస్తకము కాశీయాత్రచరిత్ర యనే పేరుతో అచ్చు మూలకముగా ప్రచుర పరచడమైనది.

యిందులో యాత్ర బోవువారికి వుపయోగించేలాగు మార్గములు, మజిలీలు అచ్చట దొరికే వస్తువులున్ను వ్రాసియుండుట మాత్రమేగాక మార్గముల కిరుపక్కలనుండే అడువులు, కొండలు, ఏరులు, గుంటలు, తోపులు, వృక్షములు మొదలైన వాటి వివరములున్ను, మజిలీలలో నుండే స్థలవసతి, గృహవసతి, జలవసతులున్ను మజిలీల సమీప గ్రామముల సంగతులున్ను, తిరువళ్ళూరు, తిరుపతి, అహోబిలము, శ్రీశైలము, కాశీ, గయ, జగన్నాథము, శ్రీకూర్మము, [illegible] వైద్యనాథము, సింహాచలము, కర్నపల్లి, శ్రీకాకోళము మొదలైన పుణ్యదేశముల మహిమలున్ను, గంగ, యమున, సరస్వతి, ప్రయాగ, గోదావరి, కృష్ణ, సరయు, శోణభద్ర, కర్మనాశిని, గండకి, ఫల్గుని, [illegible] నది, సీతాగుండము, బ్రహ్మగుండము, పినాకిని మొదలైన నదుల మహిమలున్ను, హయిదరాబాదు, నాగపూరు, కటకం, కలకత్తా, రాజమహేంద్రవరం, పట్నా, గంజాం, విశాఖపట్నం, విజయనగరం, మచిలీబందరు, నెల్లూరు, చెన్నపట్నం వగైరా పట్టణముల సంగతులున్ను, మరిన్ని ఆయా ప్రదేశములలో అద్వైత ద్వైత విశిష్టాద్వైత మతములు, క్రిస్తు మహమ్మదు మతములు దక్షిణదేశస్థులకున్ను. ఉత్తర

దేశస్థులకున్ను వుండే ఆచారాది భేదములు గౌడ ద్రావిడాది బ్రాహ్మణ జాతి విభజనలు, భూగోళ ఖగోళస్థితి క్రమములు మొదలైన యనేక విచిత్రసంగతులు బహుజనోపకారబుద్ధితో వ్రాయబడి యున్న వాటిలో యీ కొన్ని విషయములను యీ పుస్తకము అచ్చువేసి ప్రచురము చేయపూనుకొన్నందున నా బుద్ధిశక్తి స్వల్పమయినా విధిలేక యథాశక్తిగా వ్రాయడమైనది.

కోమలేశ్వరపురం శ్రీనివాసయ్య.

రామజయం

రాజశ్రీ యేనుగల వీరాస్వామి అయ్యవారలంగారు లోకోపకారబుద్ధితో యాత్రసంగతులను వ్రాయునప్పుడు ప్రస్తావములలో అనేకులకు సందేహాస్పదములైన విషయములను గురించి తమ సూక్ష్మమయిన బుద్ధిబలముచేత నిష్పక్షపాతముగా ప్రసంగించుచు తమ తాత్పర్యములను బయిలుపరచి యున్నారుగనుక వాటిని చదివేవారు సులభముగా తెలుసుకునేకొరకు ఆ ప్రసంగములకు మొదటనున్ను తుదనున్ను పుష్పములు వుంచి మరిన్ని స్పష్టముగా తెలిసేకొరకయి ఆ ప్రసంగ గ్రంథపంక్తులయొక్క మొదళ్ళనున్ను పుష్పములు వుంచియున్నవి. *ఆ అతిసులభముగా చదివేవారికి తెలియుటకై ఆ యా ప్రసంగములు వుండే పుటల లెక్కయున్ను ఆ యా ప్రసంగములయొక్క, [illegible] సంగ్రహములున్ను ఈ యడుగున వ్రాయబడుచున్నవి.

---

* ఈ పుష్పము గురుతు లీ ముద్రణమున వుంచలేదు.

ప్రసంగతాత్పర్యము

పూర్వముద్రణమున పుట | ఈ ముద్రణములోని పుటలు

౫౮. ఇందులో ఆచారాలంకారాహారభేదములు దేశానుసారముగా స్మృతికర్తలు కలగ చేసినందున వొక దేశస్థుడు మరియొక దేశస్థుని నిందించరాదని చెప్పి అందుకు కారణ మందు భోజనానకు దృష్టిదోషము సహపచనము చేయుటవల్ల పనిలేదనుచున్నారనిన్ని, ఉదకము పంచభూతములలో చేరినది గనుక అగ్ని మొదలయిన యితర భూతములకు స్పర్శదోషము లేనట్టు ఉదకానకున్ను పనిలేదనుచున్నారనిన్ని, [illegible] భక్షణము దక్షిణదేశమందు అనుకూల మని అంగీకరించబడి యున్నా వుత్తరదేశస్థులు అంగీకరించ లేదనిన్ని స్మృత్యంతరములు చెప్పబడియున్నవి. ౬.౫-౬.౭

౫౯. ఇందులో ప్రపంచమందు రోగ భాగ్యమున్ను మంచి చెడు కలిసి యుంచున్నదని చెప్పి [illegible] స్మృత్యంతరముగా హిందువులు [illegible] కలగవలెనని బింబములయందు [illegible] పాకమందుకూడా ఆ [illegible] స్వరూపము తెలియకుండా చేయుచున్నదనిన్ని [illegible] ఆదిలోనే [illegible] సర్వభూతాత్మ[illegible] బోధ చేయుటవల్ల మూఢులున్ను, బాలలున్ను, [illegible] మునిగిపోతారనిన్ని [illegible] వివాహము [illegible] విధవలు దుఃఖపడు[illegible]నిన్ని, [illegible] వివాహము [illegible] మొగుణ్ని చంపి మరివొక[illegible] [illegible] స్మృత్యంతరములు చెప్పబడియున్నవి. ౬.౭-౭౦

౬౦. ఇందులో [illegible] మూర్తిభేదములుగా [illegible], సృష్టిసంహారములు చేసే బ్రహ్మరుద్రాదులకు అవతారము [illegible]

పుటలు

లేకపోయినా స్థితికర్త అయిన విష్ణువుకు రక్షణార్థమై అనేక అవతారములు యెత్తవలసి వచ్చినందున అనేక మూర్తి భేదములు కలిగి ఆ మూర్తులు పూజ్యములయినవనిన్ని వొక విందులో అనేకవిధము లయిన భక్ష్యశాకాదులు చేస్తే భుజించే వారికి వొక్కొక్క దానిమీద రుచికలిగినట్టు భక్తులకు వొక్కొక్క మూర్తిమీద భక్తి కుదురుననిన్ని చెప్పబడియున్నది. ౮-౨-౮౯

౨౮. యిందులో యెట్టివానికిన్ని సరివారిలో తానుగొప్ప పడవలెననే కోరికె కలిగి యుంచున్న దనేటందుకు బోయీలు సవారీ మోసుట ప్రయాసమైనా తమజతలో తాము గౌరవపడవలెనని ప్రియాసపడుట దృష్టాంతముగా చెప్పబడియున్నది. ౮౧-౮౬

౨౯. ఇందులో దాక్షిణాత్యులకున్ను, ఔత్తరీయులకున్ను ఆచారభేదమున్ను ధైర్యస్థైర్య భేదములున్ను కలిగియున్నదనిన్ని దక్షిణదేశము వుష్ణభూమి గనుక అచ్చటివారికి జఠరాగ్నిమందించి అల్పాహారములు భుజించుటవల్ల హృదయకమలము దృఢముతప్పుటవల్ల ధైర్యములేక చాంచల్యము కలిగి వుండుటవల్లనే వారు కడతేరడానకు పెద్దలగుండా రాజోపచారములతో అనేక దివ్యదేశములు కల్పించబడినవనిన్ని ఉత్తరదేశము శీతభూమియైనందున అచ్చటి వారికి అగ్నిపుష్టి కలిగి గురువైన వస్తువులను భుజించుటవల్ల ధైర్యస్థైర్యములు గలిగి చిత్తచాంచల్యము లేక జ్ఞానద్వారా కడతేర గలరనే తాత్పర్యముతో విశేషించి దివ్యదేశములు కల్పించబడలేదనిన్ని సయుక్తికముగా చెప్పబడి యున్నది. ౧౦౧-౧౭

౩౦. యిందులో సుఖదుఃఖములు కర్మాధీనము లాయెనే యీశ్వరారాధనవల్ల దుఃఖములు తప్పిపోవునా, పోవా? అని శంకించుకుని కర్మమే ప్రబలమనే టందుకున్ను, యీశ్వరకృపవల్ల ఆపత్తులు నివర్తించు ననేటందుకున్ను శాస్త్ర ప్రమాణములు వున్నందున కర్మము తల్లివంటిదనిన్ని యీశ్వరుడు తండ్రివంటి వాడనిన్ని తల్లి, శిశువు తప్పుచేస్తే వాణ్ని శిక్షించు

పుటలు

నప్పుడు దండ్రి కరుణతో చినట్టయితే ఆ తల్లి శిశును తప్పించే లాగు యీశ్వరుడు కర్మానుభవములను తప్పించుననిన్ని, మరిన్ని తల్లి శిశువును సకలవిధాలా రక్షించి వాని మంచినడత లను చెప్పి వానియెడల తండ్రికి మిక్కిలి విశ్వాసము కలగచేసే లాగున సత్కర్మము యీశ్వరకటాక్షానకు కారణమయినది గనుక జ్ఞానోదయ మయ్యేవరకు కర్మములను విడవకూడదనిన్ని చెప్పబడియున్నది. ౧౧౦-౧౧౪

౧౨౧. యిందులో శైవవైష్ణవమతములలో పెద్ద సామదు లను కూడా తరింపచేయవలెనని వారి నడతలకు అనుకూల ముగా మీరు సారాయి తాగినా యీశ్వరార్పితము చేసి తాగండని శాక్తరామానుజ కూట పూజలను కలగజేసినట్లు ఆత్మహత్య చేయవలెనన్న వారికి యీశ్వరార్పితముగా త్రివేణి లో దేహత్యాగము విధింపబడినదని చెప్పియున్నది. ౧౩౬-౧౩౭

౧౨౪. ఇందులో స్వామియెడల భృత్యుని న్యాయముగా నటించుట ఇహపరసాధకమని చెప్పియున్నది. ౧౪౧

౧౨౭. ఇందులో జ్ఞానమే మోక్షమునకు ముఖ్యసాధన మయినా కర్మద్వారా సాధింపబడిన జ్ఞానమే నిర్విఘ్నముగా మోక్షమును పొందించుగాని శుష్కజ్ఞానము బలముకలదికాదని సదృష్టాంతముగా చెప్పియున్నది. ౧౪౩-౧౪౪

౧౩౦. ఇందులో సారశాస్త్రాది మతాలు అద్వైత విశిష్టా ద్వైతద్వైత మతములలో చేరినవనిన్ని దీపకళికాన్యాయముగా జగదీశ్వరులకు భేదములేదనుట అద్వైతమనిన్ని, పాలలో కలిసి యున్న నెయ్యివలె కించిత్తు భేదముకలదు విశిష్టాద్వైతమనిన్ని పాలు పెరుగు మజ్జిగలవలె భేదము కలదనుట ద్వైత మనిన్ని, క్రీస్తు మహమ్మదు మతస్వరూపమున్ను స్త్రీలకు అధో భాగమందున్న హృదయగ్రంధి విడి ఊర్ధ్వభాగమందున్న హృదయగ్రంధి విడనందున మోక్షహేతువైన జ్ఞానము పుట్ట నందున వారికి మోక్షములేదనిన్ని యితర జంతువులవలె స్త్రీలు పురుషులకు భోగార్హలేననిన్ని చెప్పబడియున్నది. ౧౪౫-౧౫౦

పుటలు

౧౮౬ యిందులో బ్రాహ్మణులు శూద్రజాతిని మిక్కిలి తక్కువ పరచుట యితర మతము వృద్ధిబొందుటకు హేతువయినదనిన్ని, పెద్దలు పామర జనులను కడతేర్చవలెనని బింబారాధనను విధించితే భగవంతునికి హేయములైన వికారపు ఉపచారములను లోకులు చేయసాగినందుననున్ను బ్రాహ్మణులు మేము శ్రేష్ఠులమని ఇతరవర్ణాలను ధిక్కరించడము వల్లనున్ను వీరి దురాచారములవల్లనున్ను వీరియెడల భగవంతునికి కటాక్షము తప్పి సత్యము మొదలయిన సుగుణసంపత్తుగల యింగిలీషువారు హిందుదేశము యేలేటట్టు దేవుని కృపకు పాత్రులైనారనిన్ని చెప్పియున్నది. ౧౬౫-౧౬౮

౧౬౬ యిందులో గౌడులు సాత్విక దేశమందు నివసించుటవల్ల సత్వగుణము గలిగి మతద్వేషములు లేక అన్యోన్యముగా వున్నారనిన్ని దాక్షిణాత్యులైన ద్రావిళ్ళు మిక్కిలి కర్మశ్రద్ధగలవారయినందున వీరికి మతద్వేషములు హెచ్చయి అన్యోన్యము లేకయున్నారనిన్ని గౌడద్రావిళ్ల విభజన క్రమమున్ను కేరళస్థులు, చిత్పావనులు, కరాడీలు, గయావాళులు గంగాపుత్రులు శాకద్వీపబ్రాహ్మణులు విశ్వకర్మబ్రాహ్మణులు వీరి సంగతిన్ని బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర జాతి భేదములు యీశ్వర కల్పితములయితే సకల దేశములయందున్ను యీ జాతిభేదములు వుండవలసినది; ఆలాగు లేక హిందూభూమి యందు మాత్రమే కలిగియుండుటవల్ల జాతిభేదములు మనుష్య కల్పితములనిన్ని స్మృతులయొక్క విభజన క్రమమును వ్రాసియున్నది. ౧౯౦-౨౦౨

౧౯౮ యిందులో గంగాదితీర్థములున్ను కాశీ మొదలయిన పుణ్యక్షేత్రములున్ను పురాణములగుండా సకల పాపనాశకములనిన్ని, ముక్తిప్రదములనిన్ని యేర్పరచి యుండుటకు కారణమేమంటే పెద్దలు మంచి యోచనగలవారై ప్రపంచ వ్యాపారములలో మునిగియుండే జనులకు తాముచేసిన పాపములు పుణ్యతీర్థములలో స్నానముచేస్తే నివర్తించును అనే ధైర్య

ముతో తీర్థస్నానము చేసి నెమ్మది [illegible]నిన్ని, [illegible] దశను పొందదలచిన మనుష్యులు వొక్కచోట నే వుండి [illegible] మును పొందుదురనిన్ని, పురాణములద్వారా [illegible] కున్ను, క్షేత్రములకున్ను మహిమలు కలగచేసినారనిన్ని [illegible] దులకు తల్లి తండ్రిదులు వున్నట్టుండి చనిపోతే వారి [illegible] తీర్చుకోక పోతిమిగదా అనే పశ్చాత్తాపము [illegible] వ్రిజనాదులకు మహిమలు కల్పించినారనిన్ని చెప్పబడియున్నది.

౨౦౫ యిందులో [illegible] మతస్థులు దేవుడు వొక్క డయి యుండగా మీ మతములో అనేక దేవతలు [illegible] యేలాగు చెప్పుచున్నారని ప్రశ్న చేయగా మాలోనున్ను దేవుడు వొక్కడేను. అయితే మీలో [illegible] సమానులైన పురుషులను ఆరాధించేలాగు మాలోనున్ను శివ విష్ణు గణపతి మొదలైన దివ్యపురుషులను ఆరాధించు చున్నాము గాని దేవుడు వొక్కడే నని [illegible] లేదని చెప్పియున్నది.

౨౦౬ యిందులో కొన్ని చోట్ల [illegible] పాటి వేడికలిగి వుండుటకు కారణమేమంటే [illegible] త్వరగా ఉత్పత్తి కావడము సహజము [illegible] మయమైనందున జలము ఉష్ణముగా వుంటున్నదని చెప్పబడి యున్నది.

౨౦౭ యిందులో [illegible] అణిమాద్యష్ట సిద్ధులు కలగవానకు [illegible] సిద్ధించుగాని యితరులకు [illegible] చెప్పబడియున్నది.

౨౦౮ యీ గొప్ప [illegible] గయలో వ్యాపించినందుకు కారణమున్ను గయావళులను [illegible] త్రాణ చెప్పుటకు హేతువున్ను [illegible] స్థితిన్ని చతుర్దశ భువనస్థితిన్ని [illegible] స్థితిన్ని [illegible] తుస స్థితిక్రమమున్ను వైకుంఠాది లోకస్థితిన్ని [illegible]

స్థితిన్ని ద్వీపముల స్థితిన్ని పంచభూత సృష్టిక్రమమున్ను చరా చర స్థితిగతులున్ను జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థా స్వరూపమున్ను స్థూలదేహ సృష్టిక్రమమున్ను పంచభూతాల వ్యాప్తిక్రమ మున్ను బాల్యాద్యవస్థాహేతువులున్ను సత్వరజస్తమోగుణ కార్యములున్ను స్త్రీలింగ పుల్లింగ నపుంసకలింగ శబ్దముల విభజనమున్ను శాక్తాదిమత సంకేతస్వరూపమున్ను దేవరాక్ష సాది సృష్టిభేద హేతువున్ను భగోళస్థితిక్రమమున్ను ప్రతి దేశానకున్ను అహఃప్రమాణ భేదములున్ను భూమికి చలనము కలదనేటందుకు హేతువులున్ను చెప్పబడియున్నవి. ౨౮౪-౨౯౨

౨౩౩ యిందులో నాస్తికులు ఈశ్వరుడు లేడు స్వభావము చేతనే ప్రపంచము జరుగుచున్నదని చెప్పినా వారు జ్ఞానులకు దూష్యులు కారనిన్ని జ్ఞానులున్ను పరతత్వమనే వస్తువు ఈశ్వరు డనిగాని ఈశ్వరి అనిగాని స్త్రీలింగ పుల్లింగ ధర్మములు కలదికాదని చెప్పుచున్నారు గనుక యీ వుభయులకున్ను పరతత్వమనిన్ని స్వభావమనిన్ని శబ్దభేదమేగాని అర్థభేదము లేదని చెప్పబడియున్నది. ౨౯౨-౨౯౬

౨౯౦ ఇందులో యీశ్వరుడు పరులకు యీ హిందూ దేశమును స్వాధీనపరచినందుకు కారణమేమంటే అందరున్ను అహింస సత్యము మొదలైన సద్గుణములతోనే నటిస్తే తప చిద్విలాసానకు వ్యతిరిక్తమని యెంచి యిచ్చటి వారికి కామ క్రోధాదులను వృద్ధిబొందించి తద్వారా బ్రాహ్మణులగుండా యిచ్చటి క్షత్రి జాతిని బొత్తిగా నశింపచేసి వెనక బ్రాహ్మ ణుల గర్వభంగముకొరకు తురకలను కొన్నాళ్లు వృద్ధిపరచి మళ్లీ కరుణతో సాత్వికులయిన యింగిలీషువారికి యీ దేశాధికార మును యిచ్చినాడని చెప్పియున్నది. ౨౯౬-౨౯౯

౨౯౩ ఇందులో మహమ్మదు మతస్థులు బలాత్కార ముగా యితరులను తమ శాస్త్ర ప్రకారము తమ మతములో కలుపుకొనుచు క్రిస్తువులనున్ను హిందువులనున్ను నపుంసకు లను చున్నారు. మరిన్ని క్రిస్తువులు తురకలను క్రూరులనిన్ని హిం

పుటలు

మువులను స్థావరములనిన్ని చెప్పి తాము సాత్వికముగా తమ మత బోధన చేయుచున్నారు. హిందువులు తమ మతము గొప్ప మయినందున పరులకు బోధించితే వారు గ్రహించచాలరు గనుక వారికి చెప్పమనిన్ని నిజమునుకానని వారు పరులకుబోధింతురనిన్ని అనుచున్నారనే కథనున్ను పుల్లమామిడిపండుకున్ను తీయమామిడిపండుకున్ను భేదమున్నట్టు బ్రాహ్మణునికిన్ని యితర వర్ణాలకున్ను భేదము యీశ్వర కల్పితమనిన్ని వ్రాసియున్నది. ౨౬౭-౨౬౮

౨౭౬ యిందులో జీవాత్మ ఆత్మ అంతరాత్మ పరమాత్మలయొక్క స్వరూపములను బలభద్రుడు సుభద్ర జగన్నాథస్వామి సుదర్శనమూర్తి అనే నాలుగు బింబాలుగా చెప్పబడి యున్నదనిన్ని అన్నము బ్రహ్మస్వరూపమయినదని లోకులకు తెలిసేకొరకు యిచ్చట జాతి నియమాలు లేకుండా ప్రసాద స్వీకారము విధింపబడియున్నదనిన్ని చెప్పియున్నది. ౨౭౦-౨౭౨

౨౮౨ యిందులో అథర్వణవేదము తక్కిన మూడు వేదములవల్లపుట్టినదే గాని స్వతంత్రము కాదని చెప్పియున్నది. ౨౮౦

౨౮౫ యిందులో నానావిధ సుఖములు నిష్పత్తించి సుఖము కలగవలెనని చేయు నానావిధము లైన సదాచారము పెంచచ్చేవున్న బుద్ధిన్ని నశించేటందుకు హిందువుల స్త్రీలకు పురుషులపై మోహము కలించుటకు సాధనమే కారణమనిన్ని యిందుకు దృష్టాంతముగా నానావిధ వస్తువులతోనున్న సంబంధించు చేయుచున్నదని యింగిలీషు వారు చెప్పిన నీతి వాక్యమున్ను వ్రాయబడియున్నది. ౩౩౪

౩౦౫ యిందులో శాంతిచేసి పూజలయిన రోగములు వారికి యింట అనేకులకు సంభవించుటకు కారణమేమనగా వారికి ఆ పుణ్యతీర్థము ప్రాప్తించదనే సన్ని హితులు దిగులు పడుటవల్ల వారికన్ని ఆ పుణ్యతీర్థము సంభవించుచున్నదని చెప్ప యున్నది. ౩౪౫

౩౨౨ యిందులో శత్రువులు తప్పించుకొనవలెనని ప్రత్యక్షముగా రక్షింపబడుచున్నా ప్రసిద్ధముకావలెనని తీర్పులు చేయడము వెర్రితనమని చెప్పియున్నది. ౩౫౬

యీ దిగువ వ్రాయబడిన షహరుల సంగతులు

వివరముగా వ్రాయబడి యున్నవి.

పాతముద్రణం పుటసంఖ్య	గొప్పషహరులు	ఈ ముద్రణం పుట	పాతముద్రణం పుటసంఖ్య	గొప్పషహరులు	ఈ ముద్రణం పుట
౨	దిగువ తిరుపతి	3	౨౫౯	కటకం	౨౯౪
౨౭	హాయిదరాబాదు	౩౨	౨౬౫	జగన్నాధము	౩౦౧
౫౨	నాగపూరు	౬౧	౨౮౦	గంజాం	౩౧౭
౭౯	జబ్బల్‌పూరు	౮౭	౨౯౦	విజయనగరము	౩౨౯
౮౮	మైహారు	౧౦౦	౨౯౯	పితాపురం	౩౩౯
౧౦౫	మిరిజాపూరు	౧౧౯	౩౦౧	రాజానగరం	౩౪౧
౧౧౩	ప్రయాగ	౧౨౮	౩౦౧	రాజమహేంద్రవరం	౩౪౨
౧౩౭	కాశి	౧౫౫	౩౦౭	మచిలిబందరు	౩౪౮
౧౫౭	పట్నా	౨౩౧	౩౧౨	బాపట్ల	౩౫౫
౧౬౪	మూంగేరి	౨౩౪	౩౧౩	వేటపాలెము	౩౫౫
౧౭౯	గయ	౨౦౪	౩౧౩	చినగంజాం	౩౫౬
౨౩౭	కలకత్తా	౨౬౯	౩౧౬	నెల్లూరు	౩౫౯
			(౩౨౪	చెన్నపట్టణము	౩౭౪

Specimen page of
Mss in Govt. Oriental Manuscripts Library
No. 1407

యిది ఏనుగుల వీరాస్వామి అల్లించిన కాశియాత్రి చరిత్రి

18 May 1830 ప్రతి నెంబరు ౧

౧౮౩౦ సంవ్వత్సరం మేనెల ౧౮ ది కుజవారం రాత్రి ౯ ఘంటలకు చెంన్నపట్నం వదిలి ప్రయాణమయి మాధవరం అనె గ్రామములో రాత్రి నిలిచినాను. మాధవరం తండయారుపేటులో వుండే నా తోటకు మూడు ఘడియల దూరం. నీరుభూమి. మాధుర్యమయిన వుదక సమృద్ధి కలదు. ద్రావిడ వైష్ణవులు కాపురం. క్రిషిమీద లక్ష్యంలేదు. సమిధలు వగయిరా పట్నంలో అమ్ముకుని జీవనం చేసేవారు. దోవలో వుప్పుకయ్యా వుంన్నది. ఆ వుప్పుకాలువకు వారధి కట్టివుంన్నది. దాటి రావలశ్నిది.

ఏనుగుల వీరాస్వామయ్యవారి జీవిత చరిత్ర *

రచయిత: శ్రీ కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళెగారు

ఈ చెన్నపట్టణపు కాపురస్థుడయిన శ్రీవత్స గోత్రోద్భవుడైన యేనుగుల సామయమంత్రి మూర్ధన్యునకు పుత్రుడగు యేనుగుల వీరాస్వామయ్యవారితోను బహుదినములు సహవాసము చేసి స్నేహితుడనై యుండిన నేను, ఆయన చేసిన కాశీయాత్రా చరిత్రలోని సంగతులను వ్రాసేటందుకు ముందుగా ఆ పుణ్యపురుషుని చర్యలను తెలిసిన మట్టుకు చెప్పక పోయితిని ఆయన [illegible] న్యాయము నడిపించిన వాడను కాబట్టి [illegible] భాగములు చేసి వాటిని పూర్తిగా వర్ణించను శక్తి యోగ్యతలు లేని వాడనైనా పూనుకోవలసి వచ్చినందున వాటిలో కొన్నిటిని సంగ్రహముగా వర్ణించినవాడ నౌచున్నాను.

యేనుగుల వీరాస్వామయ్యగారికి తొమ్మిదవ యేట పితృవియోగము సంభవించెను. అప్పుడు ఆయనకు [illegible] పోషకులు లేక యుండిరి. తండ్రి [illegible] యుండెను. పండ్రెండవ యేట యుండగానే బహు [illegible] శక్తి గలిగి యుండినందున అప్పుడు ఆయన [illegible] బోర్డు ఆఫ్ రెవిన్యూ అనే ఆఫీసులో [illegible] రున్న ఆయనను [illegible] దానివల్ల ఆ వయస్సులో ఆయనకు [illegible] తెలియవచ్చుచున్నది. [illegible] రీలో యింటును [illegible] సంవత్సరములు వుండి [illegible] అటు తర్వాతను కొన్ని సంవత్సరములు [illegible]

---

* ఈ జీవిత చరిత్రము శ్రీ కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళెగారు రచించిన కాశీయాత్రా చరిత్రలో చేర్చి 1838 లో అచ్చు వేయించారు. [illegible] వివరాలకు పీఠిక చూడండి.

(సులు) *యేజన్సీలు గొప్ప జమీందారులు వీరితో వర్తకసరళిగా వ్యా(సంగము)*చేయుచువచ్చి †బోయర్ హౌసులో ప్రా పకరుగావుండి హేడు కొంటాంటు అయి తర్వాత సుప్రీంకోర్టు§ యింటేరు ప్రీటరు పనిలో ప్రవేశించినారు. అప్పుడు బోర్డు ఆఫ్ ట్రేడు ఆఫీసువారు ఆయన యెడల తమకు కలిగియుండే విశ్వాసమునకు గురుతుగా ముక్కుపొడి వేసే బంగారుడిబ్బి యొకటి బోర్డు శకిృటేరి మూలముగా సుప్రీంకోర్టు జడ్జిగారి సెలవుమీద ఆయనకు యిప్పించినారు.

ఆయన తనకు పరులు స్వల్పోపకారము చేసినా వారియెడల జరిగించిన మేలు చెప్ప నలవిగాదనుటకు ఆయన తిరుణామలకు వెళ్ళినప్పుడు ఆ గుడిలో తనవలెనే స్వామి దర్శనమునకు వచ్చిన ప్రజలకు సహాయముగా నుండె యొక బంట్రోతు తనకు జాగ్రితగా స్వామి దర్శనము చేయించినందుకు వానికి నూరు పదితులము

---

* నాకు దొరికిన ప్రతిలో బ్రాకెట్లలోని అక్షరాలు చెరిగిపోయాయి.

† మనదేశంలో వర్తకం చేయడానికి వచ్చి ప్రభుత్వమైన యీస్టిండియా కంపెనీ సంఘంవారు చాలా కాలం వరకూ దేశపరిపాలనతో పాటు తమ వ్యాపారం కూడా జరుపుతూనే వుండేవారు. అందువల్ల ప్రభుత్వ కచ్చేరీలతో పాటు వ్యాపార కార్యాలయాలుకూడా వుండేవి. బోర్డాఫ్ ట్రేడు మొదలైనవి వ్యాపార శాఖకు సంబంధించిన కార్యాలయము. బోయర్ హౌసు కూడా అటువంటిదే.

§ ప్రస్తుతం చెన్నపట్నంలో వున్న హైకోర్టు 1862 లో స్థాపింపబడింది. అంతకుపూర్వం దీని స్థానే రెండు న్యాయస్థానాలు వుండేవి. ఒకటి ఇంగ్లండు రాజు అధికారంక్రింద స్థాపింపబడి ఇంగ్లీషు న్యాయశాస్త్రం ప్రకారం కేసులు విచారించే పరమోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు. రెండవది ఈస్టిండియా కంపెనీవారి అధికారంక్రింద స్థాపింపబడి మనదేశంలో హిందూ మహమ్మదీయుల ధర్మశాస్త్రాల ప్రకారం కేసులు పరిష్కరించే జిల్లాకోర్టులపైన అధికారం కలిగిన సదరు అదాలతు కోర్టు. ఈ రెండు కోర్టులలోను ఒక్కొక్క ప్రధాన న్యాయమూర్తి, ఇద్దరేసి సాధారణ న్యాయమూర్తులు వుండేవారు. రెండు కోర్టులలోను ఇంగ్లీషును అరవము తెలుగు మొదలైన భాషలలో తర్జుమా చేసి చెప్పేవాళ్ళుండేవారు. వారినే 'ఇంటర్ ప్రిటర్'లు అనేవారు. వీరాస్వామయ్యగారి పనిలో 1819 లో ప్రవేశించారు.

యిచ్చుట రివిన్యూబోర్డువారికి శ్రుతపరచి వానికి వెండిబిళ్ళయున్ను ఒక వరహాయెక్కువ జీతమున్ను కలిగేలాగు చేసినది సాక్షిభూతముగా నున్నది. ఆస్థలమునకు అష్టబంధనము చేయించి గజదానము చేసినారు. యిది వారి శక్తికి మెచ్చయిన కార్యముగా అందరికిన్ని తెలియవలశినది. అక్కడి కలకటరు ఆయననున్ను ఆయనతో కూడా వచ్చిన మరికొందరు ప్రభువులనున్ను చూచి మీరందరున్ను కూడి యిక్కడి దేవునికి రథముకట్టిస్తే బాగా వుండునని చెప్పగా అప్పట్లో ఆ ప్రభువులందరున్ను ఆలాగే చేయుచున్నామని ఆయనగుండా అనిపించి అక్కడినుంచి పట్టణమునకు వచ్చిన తర్వాత ఆ ప్రభువులు ఆ కార్యమును గూర్చి సదరహి అయ్యావారితో మెచ్చరించడమే మానుకొనిరి. అయ్యావారు తాను మంచిదని చెప్పినందున ఆకార్యము తన శక్తికి మించినదైనా అపరిమితమైన ధనవ్రియము చేసి రథము కట్టించి తన మాటను కాపాడుకొన్నారు. యిందువల్ల ఆడినమాట కాపాడుటకై శక్తికి మించిన కార్యములను సాధింపుచు వచ్చినారని స్పష్టముగా తెలియుచున్నది. వారు కాశియాత్రె వెళ్ళినప్పుడు నేను ఆ రథానకు యినప గొలుసులు జాగ్రత పెట్టి గవర్నమెంటువారిగుండా వాటికి రంగుపూయించిన సంగతి స్వల్ప సహాయమైనా దాన్ని అనేక ప్రకరణములలో నుదాహరించి గొప్పగా కొనియాడిరి. యీలాగు స్వల్పోపకారములను గొప్పగా కొనియాడుచూ నచ్చినందున యితరులకు విశేష కార్యముల యెడల ప్రవృత్తి కలుగుచూవచ్చెను.

ఒక్క సంవత్సరమునకు అధికముగానే వారు ప్రతి ద్వాదశిన్ని భక్ష్యభోజ్య ఫలాజ్య దటి ప్రాజ్యములయిన బ్రాంహ్మణారాధనలు చేసి తర్వాత తాను ద్వాదశి పారణ చేయుచు వచ్చినారు. ఆ సంతర్పణాలు యీ పురమందు మహోత్సవములుగా నుండినవి. అన్న ప్రదానమందు వారి చాతుర్యమున్ను జాగ్రతయున్ను వర్ణించ శక్యంబులు గావు. వొక్క స్థలమందు పక పాకములో ఏకాపోశనముగా వొక్క లోపమున్ను లేకుండా మూడు

నాలుగు వేల బ్రాహ్మణులు భుజించునప్పుడు తా నొక పరిచారకుని కంటే సులభుడుగా నటించెను. అందరికిన్ని అనేక విషయములలో కాలయాపన మౌచున్నది. ఆ పురుషుడు ఇట్టి సద్విషయమందు, శ్రమను ఎంచక స్వల్పకాలమును వ్రయపరచినది పరలోకగతు డైనా వున్నట్టే కొనియాడబడేలాగు చేయుచున్నది. ఇట్టి సత్కార్యము చేసినవారికి అది కీర్తి హేతువు కావడము మాత్రమేగాక యితరులకున్ను అలాటి కీర్తి యెడల సుబుద్ధి కలుగుటకు కారణ మవుచున్నది.

యీ పురమందు క్షయమాస *విషయ మయి మహాసభ కూడినప్పుడు అయ్యవారు తన పక్షమును శ్రుతి స్మృతి ప్రమాణములతో స్థాపన చేయగా ఆ సభవారు మిక్కిలి సంతోషపడి అందుకు చిహ్నగా అయ్యవారికి రత్నహారమును బహుమతిచేసి వారి సద్గుణములను వొక పత్రికలో వ్రాసి ఆయనకు పంపిరి.

---

* దక్షిణదేశములో చాంద్రమానము సౌరమానము కూడా వ్యవహారంలో వున్నాయి. ఉత్తరదేశంలో బార్హస్పత్యమానము మాత్రం వ్యవహారంలో వుంది. సౌరమాన సంవత్సరానికి 365 దినముల 15 గడియల 31 విగడియలు ఉంటాయి. చాంద్రమాన సంవత్సరములో 360 దినములున్ను, బార్హస్పత్యమాన సంవత్సరానికి 361 దినముల 11 గడియలున్ను వుంటాయి. అందువల్ల ఈ మూడు మానముల ప్రకారం గుణింపబడే పంచాంగాలకు భేదా లుండితీరాలి. అయితే దక్షిణదేశంలోని దైవజ్ఞులు చాంద్రమానాన్ని సౌరమానంతో సరిపుచ్చడానికి మనపంచాంగాలలోని అధిక క్షయ తిథులలాగనే అధిక క్షయ మాసాలు కల్పించారు. ఒక్కొక్క సంవత్సరంలో అధికమాసం అని పేరుపెట్టి ఒక మాసాన్ని చేర్చి సంవత్సరానికి 13 నెలలు చేస్తారు. ఇలాగ సరిపుచ్చుకుంటూ వస్తూంటే కొన్ని సంవత్సరా లయ్యేటప్పటికి చాంద్రమాన సంవత్సరంలో ఒక నెల తగ్గిస్తేనేగాని సౌరమాన సంవత్సరానికి సరిపోవడం పొసగని తటస్థిస్తుంది. అంతట మన దైవజ్ఞులు, పండితులు, సభచేసి ఏ నెలను లెక్కలోనుంచి తీసివేయవలెనో నిర్ణయిస్తారు. అట్టిమాసానికే అనహస్పతి క్షయమాస మంటారు. అంతట ఆ క్షయమాసం లెక్కలోకిరాక తరువాత వచ్చేమాసంలో కలిసి పోగా ఆ సంవత్సరంలో 11 నెలలే వుంటాయి. శాలివాహనశక 1744 చిత్రభాను సం॥లో పుష్యమాసము క్షయ మాసముగా నిర్ణయించబడింది. అది క్రీస్తుశకము 14-12-1822 కును 11-1-1823 కును మధ్య కాలమున వచ్చిన మార్గశీర్ష మాసమునకు సరిపోతున్నది. (స్వామి కన్ను పిళ్ళగారి ఎఫిమెరిస్ చూడండి.

ఆయన వుద్యోగములో నుండిన కాలము నరకు ఆ కోర్టు జడ్జీలకు తృప్తిగా నడుచుకొన్నారనే టందుకు దృష్టాంతముగా పెద్ద జడ్జీ యయిన సర్ రాల్ఫు పాల్మరు దొరగారు * ఆయనకు వ్రాసి యిచ్చిన టెస్టిమోనియాల్ అనే యోగ్యతాపత్రికలో విశేషముగా ఆయన కోర్టులోనున్ను, చేంబరులోనున్ను అలసట లేక బహు నెమ్మదితో పనులు గడుపుచు వచ్చె ననిన్ని, ఆయన తన గొప్ప వుద్యోగపు పనులను మిక్కిలీ నమ్మికముగా జరిపించె ననిన్ని మరిన్ని ప్రజల మేలును కోరి స్మృతిచంద్రిక మొదలైన కొన్ని పుస్తకములకు ట్రాన్సులేషన్ చేసె ననిన్ని నే నెరిగినంతలో గవర్నమెంటువారి విశేషకృపకు యీ పురుషుడు పాత్రు డగు నట్టు హిందు పెద్ద మనుష్యులలో మరి ఎవరున్ను యోగ్యులైన వారు లేరని దృఢముగా నాకు తోచి యున్నదనిన్ని వ్రాయబడి యున్నది.

లోకములో గంగాస్నానమునకు వెళ్ళిన పురుషుడు తన తల్లి దండ్రులకు గంగ తెచ్చి యివ్వడము వాడికె బడియున్నది. యీ మహాపురుషుడు గంగను పదివేలు బుడ్లు కావళ్ళు వగయిరాల మీద తెచ్చి యీ దేశములో నుండే నాలుగు వర్ణాల వారిలో నున్నండే గొప్పమనుష్యులగుండా ఆ యా వర్ణములలోని ముఖ్యుల పేళ్ళు తెలుసుకొని వారి కందరికి గంగనున్ను జగన్నాథ పట ప్రసాదములనున్ను యిప్పించెను. అందువల్ల అందరినిన్ని తన బంధుసమానులుగా చూచే వారని స్ఫుటముగా తెలియుచున్నది. ఆయన యాత్ర బోవునప్పుడు • నేను సకృద్వార్త అక్కడి వినోదములను వ్రాయించి పంపించవలె నని అడుగు కొన్నందుకు

* సర్ రాల్ఫ్ పాల్మర్ గారు మద్రాసుసుప్రీము కోర్టులో 18-7-1824 తేదీన న్యాయమూర్తులలో నొకడుగ నియమింపబడినారు. 28-1-1825 వ తేదీని ప్రధాన న్యాయమూర్తి యైనారు. ఈయన 25-10-1835 వ తేదీన పని చాలించు కొన్నారు.

• వీరాస్వామయ్యగారు మద్రాసునుండి 18-5 1830 వ తేదీని యాత్రకు బయలుదేరి 3-9-1831 వ తేదీన తిరిగి వచ్చినారు.

యాత్రిలో ప్రతిదినచర్యలనున్ను ఆయా ప్రస్థానములలో జగదీశ్వరుడు తనకు తోపచేసిన తాత్పర్యములనున్ను మార్గమందు పరుల వల్ల తాను చెందిన సహాయములనున్ను, తనవలె యాత్ర పోవువారు మార్గములో పూర్వముగానే జాగ్రత పెట్టుకొనవలసిన విషయలనున్ను క్రమముగా అప్పుడప్పుడు వ్రాసి పంపుచు వచ్చిరి. ఆ పుస్తకమును చూచుటవల్ల యాత్రికులోయి సూచి తెలియవలసిన సంగతులన్ని తెలియుచున్నవి. ఆ పుస్తకము పసలయూరి వెంకు మొదలారిగుండా అరవములో తర్జుమా చేయించబడి అచ్చు వేయించబడి యున్నది. నాగపూరి వీరాస్వామి మొదలారి మహారాష్ట్రములో భాషాంతరము చేయించినారు. ఆ మహారాష్ట్ర పుస్తకమును నాగపూరి రెసిడెంటుగారు తాను యింగ్లీషులో త్రాన్సులేషన్ చేసి ప్రసిద్ధపరచ తలచి అయ్యవారిని సెలవు అడిగినందుకు వీరు నేనే భాషాంతరము చేయించి పంపుచున్నా నని తెలియజేసి కొంత భాషాంతరము చేయించినారు. భగవంతుని కృప వల్ల కొదవయున్న యే పుణ్యాత్ముల గుండానయినా పూర్తి కావచ్చును.

నందనసంవత్సరపు క్షామము * లో నేను కొంత ధాన్య సంగ్రహము చేసి వుంచడము మేలని చెప్పినందుకు అయ్యవారు మనము ధాన్యము సంగ్రహించి మనము మాత్రము భుజించి అన్నాతురులై దుఃఖపడే పేదలను చూచుచు జీవించుట అప్రయోజకము గనుక తనప్రయోజనమునకు గాను విస్తరించి జాగ్రత పెట్టుకొన రాదని చెప్పి ఆ దుర్భిక్షములో శక్తి వంచన లేకుండా తాను అన్నప్రదానము చేయుచు యితరులను స్వప్రయోజనమునకు అనుసరించేలాగు అనుసరించి వారినిన్ని పేదల పోషణ విషయమై ప్రవర్తింపజేయుచు ఆ లాగు ప్రవర్తించిన వారిని తాను మిక్కిలీ కొనియాడి సంతోషపెట్టుచు వచ్చిరి.

---

*నందననామ సంవత్సరపు కరవు 1832-3 మధ్య వచ్చింది. దీనికి గుంటూరు కరవు అనికూడా పేరు.

[illegible]

[illegible] ఆవరణ [illegible]
[illegible] చేసి
[illegible] తాను
[illegible] అన్నమును అంద
[illegible] ౧౦౦౦
[illegible] వేయించి
[illegible] ములకు
[illegible] వచ్చెను. మరిన్ని
[illegible] ఆ కార్యము
[illegible]

[illegible] చెప్పియుండె
[illegible] యీ అడు
[illegible] విస్తరించి [illegible]
[illegible] చనిపోయిన విప్రుల
[illegible] చేయవలసిన కార్యము
[illegible] గమును
[illegible] వారి
[illegible] చేయును వచ్చిన
[illegible] తాత్పర్య
[illegible] వారి మరణాంతము
[illegible] స్వప్నావస్థలో
[illegible] యీలాగు
[illegible] అనేక విష
[illegible] తాను తెలుసుకొన్నందున తన
[illegible] మవుచు
వచ్చినదని చెప్పెను.

మరిన్ని తన కూతురి వివాహమందు "అన్నస్య క్షుధితః పాత్రం" మనే వచనప్రకారము అన్నానకు ఆకలిగొన్నవా రందరున్ను పాత్రులని యోచించి అందుకు ఆక్షేపించినవారికిన్ని సమ్మతించినవారికిన్ని సమస్తజాతులకున్ను అన్నప్రదానము చేసినారు. దీనివల్ల ఆయన సర్వ సమదృష్టిగల పురుషుడని స్పష్టముగా తెలియవచ్చుచున్నది. కొందరు యీ వివాహ విషయమై ద్రవ్యమును వ్యయపరచుట కంటె చిన్నదానికి ఆస్తిగా వుంచుట మేలని అయ్యవారితో చెప్పి నందుకు ఆయన చిన్నదాని పోషణకొరకు ద్రవ్యమును మనుష్యాధీన ముగా నుంచుటకు ప్రతిగా యీశ్వరునిచేత నేను వుంచుచున్నా నని చెప్పి అపారముగా అన్నదానము చేసినారు.

ఈ చెన్నపట్టణమందు హిందు లిటరరీ సొసయిటీ యనే విద్వత్సభను తాను కల్పనచేసి దాన్ని వృద్ధిపొందించను యిచ్చటి గొప్ప మనుష్యులను స్వంతపనికి అనుసరించేలాగు అనుసరించి వారి వారికి ఇష్టములయిన విద్యావిషయము లన్ని యీ సభవల్ల సిద్ధించు నని అనేక మార్గములను కనుపరచుచు వారి కందరికిన్ని యీ సభమీద శ్రద్ధ వృద్ధిపొందేలాగు చేయుచు వచ్చిరి. *

అయ్యవారు తన వుద్యోగమును వదలుకొని విరామమును బొందవలెనని తన్ను యేలుచునుండిన సుప్రీం కోర్టు పెద్ద జడ్జియైన సర్ రాబర్టు కమిన్ దొర♦గారికి వ్రాసుకొన్నప్పుడు ఆ కోర్టు అడ్వొకేటు జనరల్ జార్జి నార్టను దొరగారు అయ్యవారియొక్క అతి చాతుర్య విశిష్టమయిన ద్విభాషిత్వ క్రియములను విస్తరించి చెప్పినంతలో జడ్జిగారు తానున్ను అయ్యవారి సుగుణములను బహుతరముగ తెలియపరచుచున్నప్పుడు యీ వుద్యోగమును యీ పురుషుడు గడిపినట్లు గడిపే శక్తిమంతులను నేను యిదివరలో చూడ

* దీనిని గూర్చిన టిప్పణులకు వీలిక చూడండి.

♦ సర్ రాబర్టు బక్లే కమిన్ గారు మద్రాసు సుప్రీముకోర్టులో 31—12—1835 వ తేదినుండి 17—1—1842 వ తేదివరకు ప్రధాన న్యాయమూర్తిగా నుండేవారు.

లేకనీయున్ను యీ పురుషుడు యీ వుద్యోగమును వదలుట యీ కుంపిణీవారికి బహు నష్టమనిన్ని వ్యసనపూర్వకముగా సెలవిచ్చి నారు. జడ్జిగారు యీలాగు చెప్పే పాటియోగ్యతతో అయ్యవారు తన వుద్యోగమును విడుచుకొన్నారు.

అయ్యవారు తాను జీవించి యుండిన కాలమువరకున్ను తీర్థ ప్రతిష్ఠాహేతువులయిన సత్కార్యములను అనేకముగా జరిగించి తుదకు నిర్యాణకాలము సంభవించినప్పుడు తీర్థయాత్రా ఋగ్యజుస్సామవేదత్రయ పారాయణాది సత్కర్మ ప్రభావ పరిశుద్ధాంతఃకరణులై పరమేశ్వర కరుణాకటాక్ష లబ్ధతత్త్వావబోధచేత మాతృ భ్రాతృ పుత్రమిత్ర భార్యా సుహృన్మిత్ర బంధువులయెడల నుండిన స్నేహపాశములను మూషికా జాలచ్ఛేదన న్యాయముగా ఛేదించి యీషణత్రయరహితులై దేహ లోక శాస్త్రవాసన లనే వాసనాత్రయమున్ను అవిద్యాస్మితా రాగద్వేషాభినివేశంబు లనియెడు పంచక్లేశములనున్ను జయించి నిస్సంగులై వానప్రస్థాశ్రమ ప్రతి విధిగా కొన్ని దినములు ఆరామవాసము చేసి మహావాక్యార్థ విచారణవల్ల సచ్చిదానందఘనమయిన బ్రహ్మకున్ను తనకున్ను భేదము లేదని తెలిసి సోహంభావన చేయుచు నుండి యిష్టులుగా నుండిన వారిని తనకు ఆపత్సన్న్యాసము సిద్ధింప చేయవలె నని బహుతరముగా ప్రార్థించి తన స్నేహ సంబంధికులయిన వారికి అనేక నిగ్రహవివేక హేతువులగు వాక్యములను బోధచేసి సమ్మతి పరచి నిర్యాణదినమందు బహిరంగమయిన ఆపత్సన్న్యాసమును స్వీకరించిన ముహూర్తములోనే యోగాసనాసీనులయి ప్రణవానుసంధానము చేయుచు ప్రాణోత్క్రమణ క్షణ పర్యంతమున్ను పూర్ణమయిన తెలివి కలిగియుండి, ఆత్మ నిత్యుడు దేహము అస్థిరమనియున్ను తెలిసిన వారు గనుక, దేహము వదలుటవల్ల వ్యసనమును చెందక సంతోషముతో అనాయాసముగా శాలివాహన శకంబు ౧౭౫౮ అగు దుర్ముఖి సంవత్సర భాద్రపద బహుళ పక్షాష్టమీ సోమ

వారము నాడు * ఉదయాన స్థూలదేహము వదిలి లింగ దేహముతో పునరావృత్తిరహిత శాశ్వత బ్రహ్మలోక నివాసమును పొందినారు.

కోమలేశ్వరపురం శ్రీనివాసపిళ్ళ

---

* దుర్ముఖి సంవత్సరము శాలివాహన శకమున ౧౮౨౦ లో రావడం లేదు. అది ౧౮౧౮ లో వచ్చుచున్నది. ౧౮౨౦ అనునది పొరపాటు అని తోచుచున్నది. శాలివాహనశక ౧౮౧౮ దుర్ముఖిసంవత్సర భాద్రపద బహుళ [illegible] వ. సోమవారమునకు సరియైన ఇంగ్లీషు తేది 1896 వ సంవత్సరము అక్టోబరు [illegible] వ తేది అవు తున్నది. - స్వామి కన్నుపిళ్ళెగారి ఇండియన్ ఎఫిమెరిస్ ప్ర[illegible]రం.

శ్రీ రామ జయము.

శ్రీ ఏనుగుల వీరాస్వామయ్యగారి

కాశీయాత్ర చరిత్ర

మొదటి ప్రకరణము.

నా యజమానుఁడు నాచేత కొంత దేశాటనము చేయింప దలచి నన్ను నెలమున్నూ సుప్రీంకోర్టువారు * దొరలగుండా సెలవిప్పించినాడు గనుక నేను కాశీయాత్రకు పోవలెనని ౧౮౩౦ సంవత్సరము మే నెల ౧౮ వ తేది మంగళవారము రాత్రి ౯ ఘంటలకు చెన్నపట్టణము విడిచి మాధవరము చేరినాను. అది తొండయూరువిషయములోనుండే నాతోటకు 3 గడియల దూరము. ఇసుకభూమి, మధురమయిన జలసమృద్ధిగలది. బ్రాహ్మణ క్షత్రియుల నివాసము. నాకు సముదేలు వగయిరాలు చెన్నపట్టణములో అమ్ముకొనుచున్నారు. దోవలో ఉప్పుకయ్యయున్నది. అందులో కొన్ని దొర పడవలు నడిచే పాటికాలువ త్రొవ్వించి వారధులు కట్టించి యున్నారు.

౧౯ తేది ఉదయాన అక్కడినుండి పాలవాయి సత్రము మీదుగా పెంగళేశ నాయుడి సత్రము చేరినాను. అది శిథిలమై యున్నది. తటాకమున్నది. అంగళ్ళు గలవు. అది మాధవరమునకు ౫ గడియల దూరము. దోవ సరాళము. బండ్లు నడుచును. ఆ రాత్రి పెద్దపాళెము చేరినాను. దోవలో కొరతలేరు దాటవలెను. దగ్గిర దగ్గిర గ్రామాలున్నవి. బాట సరాళము. ఆ పాళెములో శక్తిరూపముతో ఒక మహాత్మురాలు తామస ప్రాణుల సంహరించి లోకుల కిష్టసిద్ధిని చేయుచున్నారు. ఆ శక్తి చిన్న లింగము వలెనే భూమిలో మొలచి యున్నది. ఆ శక్తి బహురూపిణి. శూద్రపూజ. ఆ పాళెము అరణ్య మధ్యస్థలము. నీటి సౌభాగ్యము. బ్రాహ్మణాగ్రహారము, శివాలయమును, పెలపట్ల యిండ్లున్నవి. ఈ పాళెము, పై సత్రానికి ౧ ఆమడదూరము.

---

* సుప్రీంకోర్టు చెన్నపట్టణమున క్రీ.శ. 1800 మొదలు 1862 వరకు ఆంగ్ల మహారాజు హైకోర్టు స్థాపించుటకు ముందు నడచిన ఉన్నత న్యాయస్థానము. దానిలో ఒక ప్రధాన న్యాయమూర్తి ఇద్దరు సహాయ న్యాయమూర్తులు నుండేవారు.

౨౦ తేది పగటిమీద నక్కడనుండి తలిక రాత్రి తిరువళ్యాగు చేరినాను. దోవ సరాళము. మళ్ళి కొరతలేరు దాటవలెను. దోవలో పెంగలియనే గ్రామమువద్ద సత్రమున్నది. తిరువళ్యాము విష్ణుస్థలము. హృత్తాపనాశిని యనే తీర్థమున్నది. అందులో ప్రార్థనలవారు బెల్లము వేయుచున్నారు. ఆ తీర్థస్నానము స్మృతులయందు మహా ప్రాయశ్చిత్తములలో ముఖ్యముగా చెప్పబడియున్నది. అది పేట స్థలము. అన్ని వస్తువులు దొరుకును. అదిపై పాళెమునకు ౨౪ ఆమడ దూరము.

౨౧ తేది పగటిమీద రామంజేరి మార్గముగా రాత్రి కనకమ్మ సత్రము చేరినాను. ౨ ఆమడదూరము. దారిలో నొక నది దాట వలెను. రామంజేరివద్ద దోవ రాతిగొట్టు; మిగత సరాళము. ఆసత్రము బొమ్మకంటి శంకరయ్య కట్టించినది. పేట స్థలము. కోమట్లు సంపన్నులు అగ్రహార మున్నది. అది మొదలుకొని కార్వేటినగరము వారిసీమ. సత్రపు కోనేటినీళ్లు లెస్సయున్నవి.

౨౨ తేది పగలు బుగ్గగుడి చేరినాను. బాట సరాళము. ౧౪ ఆమడ. పుణ్యక్షేత్రము. శాశ్వతముగా మూడు జలధారలు - గంగా, యమునా సరస్వతు లనిపించుకొని గుడికింద స్రవించి అరణ్యనదిలో బడుచున్నవి. కాశిగుడిరీతిగా మూర్తులకు పేర్లుగలిగియున్నవి. దగ్గిర గ్రామములు, యిండ్లు లేవు. పదార్థములు దూరమునుండి తెచ్చు కొని గుడివద్ద తోపులో వంట చేసుకొనవలెను. రమ్యప్రదేశము. అరణ్య నదీతీరము. ఆ రాత్రి నగిరెమీదుగా పుత్తూరు చేరినాను. ౧౪ ఆమడ దూరము. నగిరెవద్ది నసను దాటవలెను. అది రాతిగొట్టు బాట. ౪ గడియల దూరము ప్రయాస; అవతల సరాళము. నగిరె పేట స్థలము. ముసాఫరులకు అన్ని వస్తువులు దొరుకును. అక్కడ వెంక టేశ నాయడి కొడుకు గొప్ప సత్రము కట్టను యత్నము చేయు చున్నాడు. పుత్తూరిలో మునియప్పిళ్ళె సత్రమున్నది. బ్రాహ్మణులకు గోసాయిలకు బైరాగులకు సదావృత్తి యిచ్చుచున్నారు. అక్కడ కుంఫిణీవారు దొరలకు ముసాఫరుఖానా కట్టియున్నారు. చిన్న పేట

[illegible]లము. గమ్ము [illegible]. చుట్టు కొండ లున్నవి. కావలసిన వస్తువులు దొరుకును. [illegible] యున్నవి. మంచినీళ్ళ గుంటయున్నది.

[illegible] వడమాలపేట సత్రము చేరినాను. [illegible]. అక్కడి [illegible] రాతిగొట్టయినా నడచుట నిండా ప్రయాసకాదు. అక్కడ అంకాలమ్మ అనే శక్తి ప్రతిమ పందిటిలోన [illegible] యున్నది. అందులో పరమాత్మ చైతన్యము ప్రతిఫలించి [illegible] జేయుచున్నది. బాట సరాళము. ఆ సత్రము [illegible] కట్టించినది. విశాలముగా నున్నది. [illegible] సదావృత్తి యిచ్చుచున్నారు. [illegible] విస్తరించి యున్నందున వారు విరాళము [illegible] సదావృత్తి యిచ్చుచున్నారు. [illegible] కలిగియున్నది. కనకమ్మ సత్రము [illegible] కార్వేటి నగరమువారి సీమ. ఆరాత్రి అల మేలు మంగాపురము మీదుగా దిగువ తిరుపతి చేరినాను. ఆమడ దూరము. త్రోవలో సువర్ణముఖరి యనే నదియున్నది. బాట సరాళము. కొంతదూరము చెరువుకట్టమీద నడవవలెను. త్రోవలో కొన్ని బస్తీ గ్రామములున్నవి. అక్కడ [illegible] దినములుంటిని. అందులో నొకనాడు వెంకటాచలపతి దర్శనార్థము కొండ యెక్కి దిగినాను. మరునాడు కపిలతీర్థములో సమారాధన చేసినాను. దిగువ తిరుపతిలో గోవింద రాజులగుడి కోదండరామస్వామి గుడియు నున్నవి. రామస్వామిగుడికి [illegible] కొంచెమైనా లేదు. గోవిందరాజులగుడి ఆచార్య పురుషుల అధీనముగా నున్నది. అయినా సర్కారు విచారణ లేదు. [illegible] ౨౦౦ [illegible]. గురునాధశెట్టి [illegible]లకు అన్నసత్రము పెట్టియున్నాడు. [illegible] ౧౫ మంది చిన్నవాండ్లకు పాఠశాల [illegible] అన్నంపెట్టి వేదము చెప్పించుచున్నాడు. చందు లాలా * [illegible] యిరా ముగ్గురు పుణ్యాత్ములు గోసాయీలు వగైరాలకు సదావృత్తి యిచ్చుచున్నారు. మూడు రామానుజకూటము లున్నవి.

---

* చందులాల్ హైదరాబాదులో దివాన్ పేష్కారు.

వాటిలో వైష్ణవులకు ప్రతిదినము ప్రసాద మిచ్చుచున్నారు. తిరుపతి భారీగ్రామము. అన్ని వస్తువులు దొరుకును. అన్ని [illegible] గలరు. పంగులూరు గురునాథ శెట్టి వగైరా సాహుకార్లు వున్నందున మహా రుస్థలమురీతిగానున్నది. కోతుల తొందర కలదు. నరసింహ [illegible] మే పానార్ఘ్యముగాని వేరే లేదు. ఒక గడియలో దూరములో కపిలతీర్థ మున్నది. అది రమ్యప్రదేశము. గంగ [illegible] ముగా నిలిచియున్నది. చుట్టు విశాలమైన మంటపము కట్టియున్నది. అది బ్రాహ్మణ సమారాధనకు యోగ్యమయినది. [illegible] దేశ స్థలములలో చందులాలా ధర్మములు నిండాగా జరుగుచున్నవి. గాలి కాలము గనక కొండమీద నొక్క పగ లుంటిని. దిగువతిరుపతికి కొండ మీద స్వామిగుడి ౧౪ ఆమడ. గాలిగోపురమువరకు నెక్కడము, దిగ డము బహుప్రయాస. ఆవల కొంతభూమి సమముగా నున్నది. మళ్ళి యెక్కడము, దిగడము కలిగియున్నా అంత ప్రయాస కాదు. దారిలో నిలుచుటకు జలవసతి గల మంటపాలు చాలా గలవు. గాలిగోపురము వద్ద నొక్క బైరాగి శ్రీరామవిగ్రహపూజ చేయుచు, వచ్చినవారికి మజ్జిగ మొదలైనవి యిచ్చి ఆదరింపుచున్నాడు. వెంకటేశ్వరునికి ప్రార్థ నలు చెల్లించే లోకులవలన కుంఫిణీవారికి సాలుకు సుమారు లక్షరూపా యీలు వచ్చుచున్నవి*. కొండమీద యేథమన కార్యము చేసుకున్న

* నూరేండ్లనాటి దేవాదాయాలు, ధర్మదాయాలు:—ఇంగ్లీషు వర్తక కంపెనీ వారు మనదేశాన్ని ఆక్రమించిన తరువాత చాలాకాలం వరకు హిందువుల దేవాలయాలను తురకల మశీదులను కాపాడుతూ వారి ధర్మాలను స్వయంగా పరిపాలించే వారు. దీనిని గురించి కొన్ని కట్టుబాట్లు చేస్తూ క్రీ. శ. 1810 సంవత్సరం బెంగాల రాష్ట్రములో నొక శాసనం చేశారు. అలాగే మద్రాసులో 1817 వ సంవత్సరమున [illegible] రెగ్యులేషను అనబడు చట్టాన్ని శాసించారు. ధర్మదాయాల సొమ్ము [illegible]తో పాటు జిల్లాకలెక్టర్లే వసూలుచేసి దేవుడి ఉత్సవాలు, అర్చనలు, భోగాలు స్వయంగా జరిపించేవారు. మిగిలిన సొమ్ము కంపెనీ వారి ఖజానాలో చేరేది. ఈ కలెక్టర్ల పైన రివిన్యూ బోర్డువారికి పైతనిఖీ అధికారం వుండేది. మనదేశంలో ఇంగ్లీషువారి అధికారం బలపడినకొద్ది దేశ పరిభుత్వంలో క్రైస్తవ మిషనరీల పలుకుబడి ఎక్కువ కాసాగింది. ఈ క్రైస్తవుల ప్రభుత్వం ఇలాగ హిందువుల విగ్రహారాధనను, తురకల మశీదులను ప్రోత్సహించడం అసహ్యంగా వున్నదని మిషనరీలు ఇంగ్లాం

[illegible] అప్పుట పరమాత్ముడు సంపూర్ణ కటాక్షముతో [illegible] వారిని త్రముగుండా హరించి యుప్పసి[illegible]. కొండమీద శ్రీనివాసమూర్తి దివ్యమం[illegible]ముగా నున్నది. [illegible] పూర్వము ఆ మూర్తిని [illegible]. అప్పుట గోసాయి [illegible] గులకు [illegible] ముకిలి అతివిశాలముగా [illegible]యున్నది. [illegible] కొండ మీద [illegible] మున్నవి. [illegible] మొదలు [illegible] మున్నది. దానివలన [illegible] మున్నవి. [illegible] హెచ్చు. అడవి [illegible] సంచరింపుచున్నవి. గాలి [illegible] మనుష్యులు [illegible] కొండమీద నుండరు.

[illegible] అమడలో నున్న [illegible] చేరినాను. తిరుపతి [illegible] కొన్ని [illegible] బాగా నడిపించు

[illegible] 1801 మొదలు [illegible] దేశీయ [illegible] గాని తిరుపతి [illegible] ఎప్పటివలెనే [illegible] 1843 లో [illegible] లో వుండిన [illegible] కొన్ని సంఘములకు [illegible] యుండిన [illegible] దేవస్థానాన్ని అప్పటి మహా[illegible] కట్టుబాటులేక [illegible]. [illegible] దుర్వినియోగం చేస్తూవున్నా [illegible]. 1817 [illegible] వాళ్ళు [illegible] 1861 లో ఒక [illegible] ధర్మా [illegible]. [illegible] 1871 లో మద్రాసు [illegible] వ్రాసియున్నారు. [illegible] 2-1872 [illegible])

చున్నారు. ఆయూరు వసతిగాకపోయినా అవతల మహారణ్యము గనుక విధిలేక అక్కడ దిగవలసి యున్నది. పోస్టాఫీసు వున్నది. యథోచితముగా వస్తువులు దొరుకును. ముసాఫరుఖానా యున్నది.

౩౧ తేది ౯ ఘంటలకు శెట్టిగుంట చేరినాను. కోన మహారణ్యము, రాతిగొట్లు, మిక్కిలి దొంగలభయముగలది. [illegible] దూరు కృష్ణాపుర మనే [illegible]. నారి సహాయము లేక మాతుమలు నిర్భయముగా ఆ యడివి దాటలేరు. కలకటరుగారు ఆదోవను నిర్భయముగా చేయను చేసిగాని మన్నారు. మామండూరికి ఈవల ౫ గడియల దూరాన బాలపల్లె యున్నది. అది మొదలు కడపజిల్లా సరహద్దు. బాలపల్లెలో ముసాఫరుఖానా యున్నది. ఆ భూమిజలము బహురోగ వర్ధనము. అచ్చట గుండుమూడు నదుల వంటి కాలువలు దాటవలెను. ఇసుక నదొకటి దాటవలెను. ఘాట బహు రాతిగొట్లు. ఎక్కుడు దిగుడుగా నున్నది. అక్కడ బహు దట్టమయిన వెదురడవి. ఆ శెట్టిగుంటలో మంచినీళ్ళ చెరువున్నది. పదిందు బ్రాహ్మణుల యిండ్లున్నవి. పేటస్థలము. అన్నివస్తువులు దొరకును. బాలపల్లె మొదలుకొని కడప కలకటరు అడవికొట్టి బాట వెడల్పుచేసి అక్కడక్కడ ఠాణా లుంచియున్నాడు. కరకరంబాడినుండి ఆ పాళెగాండ్లను మంచితనము చేసుకొని యిరువైమంది గుంపులవారిని శెట్టిగుంట దనుక తెచ్చినాను. నాడు ౬ ఘంటలకు శెట్టిగుంట విడిచి ఆమడ దూరములో నున్న కోడూరువద్దనుండే అగ్రహారమువద్ద సత్రము చేరినాను. కోడూరు బస్తీ. పేటస్థలము. ముసాఫరుఖానా యున్నది. బ్రాహ్మణ గృహములేదు. పై యగ్రహారమందు నేమిన్ని దొరకదు. అంగళ్ళులేవు. ఆ బ్రాహ్మణులు పరోపకారులు గాదు.

జూన్ ౧ తేది ౫ ఘంటలకు లేచి ఆమడ దూరములో నున్న వోరంబాడు ౯ ఘంటలకు చేరినాను. అది పేటస్థలము. అన్ని వస్తువులు దొరుకును. ముసాఫరుఖానా యున్నది. ఘాట సరాళము. శెట్టిగుంటనుంచి కోడూరికి అడవిలో దండుఘాట యొకటి పోవుచున్నది. పల్లెలమీదుగా కాలిఘాట యొకటి పోవుచున్నది. కాలిఘాటలో పవా

గీలు రావచ్చును. అడివిప్రదేశము కోమారితో సరి. అవతల భూమి తెరపగా నున్నది. దగ్గిరదగ్గిర గ్రామాలు, పైరుపొలాలు, జలసమృద్ధిన్ని ఘాటలో కలిగియున్నవి. అంతటయున్ను చింతచెట్లు గలవు. బాలపల్లెవద్ద కొండవాగునీళ్ళు నా బోయీలు వగైరాలు తాగినందున నొకబోయిన్ని, ఒక కావడివాడున్ను జ్వరము తగిలి ఖాయిలాపడిరి. గనుక దగ్గిర [illegible] మధ్యాహ్నము నిలిచినాను. పై బాలపల్లెవద్ది వాగువద్ద [illegible] పాద ముకటి చేసియున్నది. అక్కడనుంచి ఎడమటి దేశస్థులు కొండ యెక్కుచున్నారు. ఆ దినము 3 ఘంటలకు లేచి ౮ గడియల దూరములో నున్న పుల్లంపేట గడియ పొద్దు ఉండగానే చేరినాను. అది పేటస్థలము. ముసాఫరుఖానా యున్నది. బ్రాహ్మణుల యిండ్లు గలవు.

౨ తేది రాత్రి ౩ ఘంటలకు లేచి ౭ ఆమడ దూరములో నున్న నందలూరు చేరినాను. ఘాట సరాళమే. ఊరివద్ద చెయ్యేరనే నది గడియ దూరము వెడల్పు కలిగియున్నది. నదికి ఇరుపక్కల గుళ్లున్నవి. అది పుణ్యక్షేత్రము. పరశురాముడు మాతృహత్య నివర్తించిన స్థలము. అక్కడికి ౭ ఘడియల దూరమందు అత్తిరాల యనే మహాస్థలము అగ్రహారసహితముగా నున్నది. ఊరు తురకలతో నిండియున్నది. ముసాఫరుఖానా కలదు. పేటస్థలము, సకల వస్తువులు దొరుకును. బ్రాహ్మణుల యిండ్లు వసతిగా నున్నవి. ఆ దినమంతయు అక్కడనే యుంటిని.

౩ తేది రాత్రి ౭ ఘంటలకు లేచి ౯ ఘంటలకు ౭ ఆమడ దూరములో నున్న భాకరాపేట చేరినాను. దోవ మంచి దయినను రాతిగొట్టు. కొండపక్కను ఘాట పోవుచున్నది. పొడిచెట్ల అడివి. దోవలో వొంటిమిట్ట యనే గ్రామమున్నది. అక్కడ నాల్గు పక్కల కొండలు నిండుగా గట్టిన యొక్క భారీ చెరువున్నది. చెరువు కట్టమీద ఘాట. ఆ వొంటిమిట్టలో చూడ వేడుకలయిన గుళ్ళున్నవి. ముసాఫరుఖానా యున్నది. బస్తీ గ్రామము. ఆ భాకరాపేట పేటస్థలము. అన్ని వస్తువులు దొరుకును. అంతటా రాళ్ళున్నవి. వసతి యయిన

బ్రాహ్మణ గృహము లేదు. నేను 3 ఘంటలకు లేచి రాత్రి ౭ ఘంటలకు కడప చేరినాను. దారిలో కొండలు, [illegible]. [illegible] బహు రాతిగొట్లు; జలవసతి లేదు. కడపలో [illegible]. [illegible] మంచి పట్టణ మనబడ్డ యున్నది. అన్ని [illegible] గలవు. [illegible] కోరటున్ను కలకటరు కచ్చేరిన్ని గలవు. ఆ యీలాకా [illegible]లు ఇండ్లు కట్టుకొని కాపుర మున్నారు. దగ్గిర [illegible] యున్నది. [illegible] నొక బుగ్గ యున్నది. ఇండ్లు సంకుచితములు. [illegible] ఉన్నది. అందులో ఆ యిలాకా దొరలు కాపుర మున్నారు. [illegible] పక్క సీవిలు దొరలు కాపుర మున్నారు.

౭ తేది ఉదయాన ౫ ఘంటలకు [illegible] పుష్పగిరి చేరినాను. దోవ సరాళము. [illegible] దాటవలెను. అది వాన కురిసినప్పుడు అతివేగముగా ప్రవహించి [illegible] పోవుచున్నది. పుష్పగిరి పుణ్యక్షేత్రము. పినాకినీ [illegible]. నది గట్టున కొండ వెంబడిగా రమణీయ్యముగ యున్న [illegible] మున్నది. అస్తినిక్షేపము చేయతగిన పుణ్యస్థలము. స్మార్త [illegible] యైన పుష్పగిరి స్వాములవారు, అక్కడ మఠము కట్టుకొని నివాసము చేయుచున్నారు. ౧౦ బ్రాంహ్మణ గృహము లున్నవి. అక్కడి బ్రాంహ్మణులు కొంత వేదాంత విచారణ గలవారుగా కనబడుచున్నారు. అన్ని [illegible]వులకున్ను పేటకు పోవలెగాని, అక్కడ దొరకవు. నది దాటక ఊరు ప్రవేశించవలెను, మళ్ళీ నది దాటి ఘాటకు రావలెను. ఊరు [illegible]మైనది. ఆ దినము ౩ ఘంటలకు బయలు దేరి కొన్ని [illegible] కాలువలు దాటి ౫ గడియల దూరమందున్న [illegible] చేరినాను. బాట నిండా మంచిది కాదు. అది [illegible]. [illegible] లేవు. అయినా బ్రాంహ్మణు లున్నారు.

౮ తేది రాత్రి 3 ఘంటలకు లేచి ౧౪ ఆమడలో నున్న దువ్వూరు ౯ ఘంటలకు చేరినాను. దోవలో అడివి లేదు. బయిలు పొలము లెస్సగా నున్నది. ఆ గ్రామములో వసతిగా నున్న యిండ్లు, చావిళ్ళు గలవు. చేరినట్టు పేటయున్నది. అక్కడ అన్ని [illegible]

వులు నోరుకును. అదినరకు కడపజిల్లాలో చేరినభూమి. ఆ యూరు 3 ఘంటలకు నడిచి ౫ గడియల దూరమందున్న వంగలి గ్రామమును గడియ ప్రొద్దున్న గడ్డ దాటి చేరినాను. అక్కడ గొప్ప యిండ్లు, చావిళ్ళు న్నున్నవి. సత్రపు వెలుగులేదు. అది కందనూరు నవాబుగారిది. రూపశింగనే సరదారునికి కొలువుకు గాను, ఈ గ్రామము వగైరా కొన్ని యూళ్ళు జాగీరుగా యివ్వబడినవి. దువ్వూరు మొదలుకొని ప్రతిగ్రామమందున్న కొండ నివాసులు వాండ్లు ఇనపరాళ్ళలో నినుము జేయుచున్నారు.

౫ తేది ఉదయాననుంచి మధ్యాహ్నము వరకు నిలచి ౧౨ ఘంట లకు స్తలుదేరి నాలుగు ఘటికలను అచ్చటి వారిని తీసుకొని అరగడియ ప్రొద్దుండగా నిక్కడికి ౧౪ ఆమడలో నున్న అహోబళ క్షేత్రమును చేరినాను. దోవ సరాళము. అడుగడుగున గ్రామము లున్నవి. ఒక చిన్న నదిన్ని, వాగుకాలువలున్ను దాటవలెను. అయితే అడివిభూమి. ఆ క్షేత్ర మందు యెగువ అహోబళము, దిగువ అహోబళ మని రెండు స్థలములు ఒకదాని కొకటి ౪ గడియల దూరమం దున్నవి. నడమ చీకటిగల యడివి. యెగువ అహోబళానికి పైన కొండమీద ఉక్కు స్తంభ మని చెప్పబడే స్తంభముగల పుణ్యక్షేత్ర మున్నది. అక్కడికి అడివి నడమ కాలిబాట. ఒక సవారిన్ని పోదు. అది నరసింహ్వామూర్తి ఉద్భ వించిన స్తలము. దిగువను, యెగువను నరసింహ్వామూర్తి ప్రతిమ లనేక యవతారాలుగా చేసి పెట్టి ఆరాధింపుచున్నారు. ఈ స్థలము కుంభ కోణము వద్దనుండే అహోబళంజియ్యరువారి యొక్క ఆధీనము. వారి ముద్రికర్త అహోబళానకు రెండుకోసుల దూరమందున్న బాచ పల్లెలోనుండి ఆ స్తల విచారణ చేయుచున్నాడు. ఆ ముద్రికర్త యెగువ దిగువ స్థలములలో అర్చన చేసే అర్చకుల కిద్దరికిన్ని అప్పు డప్పుడు నెల ౧కి ౫ రూపాయిలు జీతము యేర్పరచుచు వచ్చుచున్నాడు. గుడి ఖర్చులకు జియ్యరువారు పంపించే అయివజు దప్ప మరియే ఆకరమున్ను లేదు. రాజా చందులాలా* యీ స్థలానకు ప్రియార్థమై సాలుకు ౧౦౦౦ రూపాయలు ఇప్పింపుచున్నాడు. యెగువ అహోబళానకు

* రాజా చందులాలా హైదరాబాదు దివాను పేష్కారు.